THE ANDHRA PATRIKA MADRAS.
ఉత్తమశైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు. ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

నెం 87

మద్రాసు, ఆంధ్ర, సీడెడ్, నైజాం లలో
స్త్రీ సాహసము
విజయవంతముగా ప్రదర్శింప బడుచున్నది

Regd. No M, 1118 సంపుటం 38. సంచిక 188 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. గురువారం 11-10-1951 వెల 1 అణా. హాలీ 0-1-2.

"ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత ఏ వివాదాలూ ఉండరాదు"

1936 ఒడంబడికను రద్దుచేస్తూ ఈజిప్టుప్రధాన మంత్రిప్రకటన

సూడాన్‌పైకూడా ఫరూక్ రాజుకే సంపూర్ణాధికారం ఉండాలని పార్లమెంటులో ప్రతిపాదన

సూయజ్ ప్రాంతంనుంచి సైన్యాన్ని ఉపసంహరించకుండుటకే బ్రిటన్ నిర్ణయం

కైరో, అక్టోబర్ 9: 1936 నాటి బ్రిటన్-ఈజిప్టు ఒప్పందాన్ని రద్దుచేస్తూ ఈజిప్టు ప్రధాని నహాస్‌పాషా నిన్న రాత్రి ఈజిప్టు పార్లమెంటులో ఒక ప్రతిపాదన చేశారు. ఫరూక్ రాజును సూడాన్‌కుకూడా రాజుగా ప్రకటిస్తూ మరొక ప్రతిపాదననుకూడా ఆయన ఆ సమావేశంలోనే చేశారు. ఒప్పందాన్ని సవరించటానికి రెండు నెలల నుంచీ జరుగుతున్న సంప్రదింపులు నిలిపివేయబడినవని ఆయన చెప్పారు.

ఒప్పందంలో ఎదుటిపక్షం సమ్మతి లేకుండా జరిగిన ఈ నిరాకరణకు న్యాయరీత్యా బలంలేదని కైరోలో బ్రిటిష్ రాయబారి ఉద్యోగులు ప్రకటించారు. 1936 ఒప్పందం కింద సూయజ్ ప్రాంతంలో సేనలను ఉంచేఅధికారం బ్రిటనుకు ఉన్నది. సుడాన్ బ్రిటన్ ఈజిప్టులకింద సంయుక్త అధినివేశంగా ఉన్నది.

1936 ఒప్పందానికి బదులు మరొక ఒప్పందం కుదిరే వరకూ ఈజిప్టులో తన సేనలను నిలిపి ఉంచటానికి బ్రిటన్ నేడు నిశ్చయించుకున్నది. సుడాన్ ప్రతిపత్తిలో మార్పు చేయటానికి ప్రజల అభిప్రాయాలను ముందుగా తీసుకోవలసి ఉన్నదని బ్రిటన్ నొక్కిచెప్పి నమ్ముతున్నట్లు బ్రిటిషు మంత్రి వర్గ సభ్యులు తిరిగి ఉద్ఘాటించారు. బ్రిటిషు సేనలను వెంటనే వెనక్కి తీసుకోవడానికి భయపడు సుడానుకు రాజుగా ప్రకటించటానికి న్యాయరీత్యా ఈజిప్టుకి హక్కు లేదని బ్రిటిషు విదేశాంగ మంత్రి మారిజన్ నేడు ఉద్ఘాటించారు.

మధ్యప్రాచ్య బ్రిటిష్ సర్వసేనాని జనరల్ రాబర్టసన్ కొందరైన వారితో సంప్రదించినమీదట బ్రిటిష్ విదేశాంగ మంత్రి పై ప్రకటన చేశారు. మారిజన్ టెలిఫోన్‌లో ప్రధాని అట్లీతో సంప్రదింపులు జరిపి నేడల్లా ఈ విషయమై మధ్యప్రాచ్య నిపుణులతో సంప్రదిస్తూనే ఉన్నారు.

మధ్యప్రాచ్య రక్షణ సమస్యపై, అమెరికా, ఫ్రాన్సుల సమ్మతితో, బ్రిటిష్ ఈజిప్టుకు కొన్ని ప్రతిపాదనలను చేయబోతున్నదని కూడా తెలుస్తున్నది. ఈజిప్టు తీసుకున్న చర్యను దృష్టిలో పెట్టుకుని ఉత్తర అట్లాంటిక్ ప్రతినిధులు రేపు మధ్యప్రాచ్య రక్షణమీద చర్చిస్తారని తెలుస్తున్నది.

ఈజిప్టు తీసుకుంటున్న చర్య కు ఫలితంగా, సూయజ్ ప్రాంతంలో ఉన్న బ్రిటిషు సైనికులకు ఇవ్వబడ్డ సెలవులన్నీ రద్దుచేయబడినవి.

జనరల్ నాజీబ్ ప్రతిపాదనను ఈజిప్టు పార్లమెంటులోని ప్రత్యర్థిపక్షాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదించినవి. ఆయన చేసిన రెండు ప్రతిపాదనలకూ ఈజిప్టు సెనేట్ కమిటీ ఏకగ్రీవంగా, ఎటువంటి సవరణలూ లేకుండా, ఆమోదించినది. ప్రజలంతా ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ ప్రదర్శనలు జరిపారు. 'మారిజన్ వలెంచాలి', 'ఇంగ్లండ్ వలెంచాలి' అని నినాదాలుచేస్తూ ప్రదర్శనలు జరుపుతున్న ప్రజలవల్ల ప్రమాదం జరక్కుండా కైరోలోని బ్రిటిష్, అమెరికన్ రాయబారి కార్యాలయానికి పైనిక కాపలా ఏర్పాటు చేయబడింది.

ఫరూక్ రాజును సుడానుకు కూడా రాజుగా ప్రకటిస్తూ ప్రధాని నహాస్ పాషా చేసిన ప్రతిపాదన సుడాన్‌లో ప్రజాస్వామిక పరిపాలనను ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నది.

1936 ఆంగ్లో-ఈజిప్షన్ ఒప్పందం 1956 వరకూ అమలులో ఉండవలసింది. అయితే ఒడంబడికను సవరించ వలసిందిగా ఈజిప్టుయుద్ధం ముగిసినప్పటి నుంచీ కోరుతూనే ఉన్నది. ఈ కోరిక మీద ఈ వారంలోనే సూచనలను చేయగలదని బ్రిటన్ లిఖితపూర్వకంగా ఈజిప్టుకు తెలియజేసి ఉన్నది. ఈ సంప్రదింపులను నిలిపివేస్తున్నామని నహాస్ పాషా ప్రకటించారు.

ఈజిప్టు ప్రకటన సుడాన్ రాజధాని ఖార్టూమ్‌లో విశేష సంచలనాన్ని

(4-వ పేజీ చూడుడు)

కొరియా యుద్ధవిరమణ సంప్రతింపులు

కమ్యూనిస్టు ప్రతిపాదనకు సమితి సర్వసేనాని సమ్మతి

టోకియో, అక్టోబరు 10: కేసాంగ్‌కు ఆగ్నేయంగా 6 మైళ్లదూరంలో ఉన్న పాన్‌ముంజాం అనే చోట యుద్ధవిరమణ సంప్రదింపులను జరపాలని కమ్యూనిస్టులు చేసిన ప్రతిపాదనకు మిత్రరాజ్య సర్వసేనాని జనరల్ రిడ్జివే మొన్న అంగీకరించారు. తక్షణం సంప్రదింపులను ప్రారంభించవలసిందని కోరుతూ ఉత్తరకొరియన్ ప్రధాని జనరల్ కింటల్‌సూంగ్, చైనా వలంటీర్ల జాయకుడు జనరల్ పెంగ్ టేహ్వాయ్‌లు నిన్న జనరల్ రిడ్జివేకు సందేశం పంపారు.

జనరల్ రిడ్జివే పాన్‌ముంజాన్‌లో సంప్రదింపులకు అంగీకరిస్తూ, ఆ ప్రాంతంమీద కేసాంగ్, ముస్సాన్‌ల దగ్గరనుంచి దాడి జరకుండా తటస్థ ప్రాంతం ఉండాలని ప్రతిపాదించారు. కేసాంగ నుంచి ముస్సాన్ వరకూ తటస్థ ప్రాంతం ఏర్పాటు చేయటానికి కమ్యూనిస్టులు ప్రతిపాదించి, ఆ విషయమై పూర్తి వివరాలను సమావేశంలోనే చర్చించ వచ్చునని సూచించారు.

పాన్‌ముంజాం దక్షిణ కొరియన్, చైనా సైనికదళాల మధ్య ఉన్నది. దీనిని చేరటానికి మిత్రసేనలు కమ్యూనిస్టు ఆక్రమిత ప్రాంతంలో నుంచి బల్లకట్టు కట్టరేదు.

సమితి సైనికోద్యోగి ఒకరు నేటి ఉదయం పాన్‌ముంజాంకు వెళ్లి కమ్యూనిస్టు ప్రతినిధులను కలుసుకుంటారు. కొత్త సంప్రదింపులకు త్వరలోనే తేదీ నిర్ణయ మవుతుందని భావించ బడుతున్నది.

పశ్చిమ రంగంలో కమ్యూనిస్టులమీద దాడిచేసిన మిత్రశక్తులు వెనక్కి తరమబడ్డవి. యుద్ధ రంగంలో అక్కడక్కడ స్వల్ప పోరాటాలు జరుగుతున్నవి.

గురువారంనాడు ఒక అమెరికన్ గస్తీవిమానం చైనా తీరానికి సమీపంలో ఎగురుతుండగా, ఎర్రజండాతో ఉన్న ఒక యుద్ధనౌక ఆ విమానంమీద కాల్పులు జరిపినది. కొరియా సముద్రంలో ఒక అమెరికన్ డెస్ట్రాయర్ తుందగనిని కొట్టుకున్నందువల్ల నష్టపడ్డదని అధికారులు అంగీకరించారు.

ఉభయపక్ష ప్రతినిధుల సమాలోచనలు

టోకియో, అక్టోబరు 10: కొరియా యుద్ధ విరమణ సమస్యపై కమ్యూనిస్టు ప్రతినిధులు, సమితి ప్రతినిధులు నేడు పాన్‌ముంగ్ జాన్‌లో సమావేశమైనారు. 14 నిమిషాలపాటు సంభాషించి, చర్చను వాయిదా వేశారు. వీరి చర్చలు ఏ దశలోనిలో ఎంతవరకు సాగిందీ తెలియదు.

కొరియా మధ్యరంగంలోని తూర్పు భాగంలో ఒకకొండ శిఖరంకోసం తీవ్ర యుద్ధం సాగుతున్నది.

డా॥ బి. సి. రాయ్

కలకత్తా, అక్టోబరు 9: ఏ. ఐ. సి. సి కి జరిగిన ఉపఎన్నికలలో డా॥ బి. సి. రాయ్ పోటీలేకుండా నెగ్గారు.

ఆసియాదేశాలమధ్య వాణిజ్యాభివృద్ధి

మార్గాన్వేషణకు సింగపూర్‌లో 23 రాజ్యాల ప్రతినిధులసభ

సింగపూర్, అక్టోబరు 9: ఆసియా దేశాలమధ్య వర్తక వాణిజ్యాదికి సంబంధాలను పెంపొందించే నిమిత్తం 23 దేశాల ప్రతినిధులతో నేడిచ్చట ఒక మహాసభ జరిగింది.

సమితి కార్యాలయ దూరప్రాచ్య ఆర్థిక సంఘంవారు ఈమహాసభను ఏర్పాటు చేసారు. ఇటి సభ అంటూ ఒకటి ఆసియాలో జరగడానికి ఇదే మొదలు.

సింగపూర్ గవర్నర్ సర్ ఫ్రాంక్లిన్‌సింప్సన్ సభకువచ్చిన ప్రతినిధులకు స్వాగతం ఇస్తూ, ప్రపంచ స్వతంత్ర రాజ్యాల మధ్యకి ఆసియా రాజ్యాలు ఎంత అవసరమో, వాటియొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించడం ఎంతో అవసరమో ఈమధ్యనే అంతా తెలుసుకోగల్గినారని అన్నారు. ఈసభకు బర్మా, కంబోడియా, సీలోను, చైనా, సింగపూర్, బ్రిటిషు బోర్నియో, హాంకాంగ్, ఇండియా, ఇండోనీషియా, దక్షిణకొరియా, లావాస్, ఫిలిప్పైనులు, తాయ్‌లాండ్, వియత్నాం, బ్రిటన్, అమెరికా, రష్యా, న్యూజిలాండ్, మలయా, సీలోను, ఆస్ట్రేలియా, నేపాలు, నెదర్లాండ్, స్వీడన్‌నుండి ప్రతినిధులు వచ్చి పాల్గొన్నారు.

స్వతంత్ర ఫక్తూనిస్తాన్ సాధించే వరకూ పఠాన్లు విశ్రమింపరు

మౌలానా మహమ్మద్ అక్బర్ ఖాన్ ఉద్ఘాటన

హైదరాబాదు, అక్టోబరు 9: పాకిస్తాన్ పరిధిలో జానకొనివున్న 2 వేల చదరపుమైళ్ల మేర ప్రదేశంలోని 80 లక్షల పఠాన్లూ స్వతంత్ర ఫక్తూనిస్తాన్ నెలకొల్పడానికి దృఢనిశ్చయం చేసుకొన్నారని ఫక్తూనిస్తాన్ అధ్యక్షులైన మౌలానామహమ్మద్ అక్బర్ ఖాన్‌గారు ఇవాళ రాత్రి యిక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "గాంధీమహాత్ముని యథార్థ అనుచరులైన పఠాన్లు తమ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన అహింసా పద్ధతులనే అక్షరాలా అవలంబిస్తారు. ఒకవేళ ఈ పోరాటంలో గనక వారు వెనక్కి పోయినట్లయితే యీవిషయాన్ని వారు పక్కరాజ్యసమితివారికి తీసుకొనివెళ్లుతారు.

ఇండియా పాకిస్తాన్ల స్వాతంత్ర్యానికై పోరాడినటువంటే పఠాన్ల సేనా పాకిస్తాన్‌వారిప్పుడు అణగద్రొక్కి పెట్టడం నిజంగా ఒక దురదృష్టం. రష్యాపైన తాను పాగింపదలచుకొంటున్న యుద్ధంలో పరిహార్థ ప్రాంతాన్ని తన యుద్ధరంగంగా గెలుచుకోవడానికి ఇంగ్లాండు అమెరికాలు బహుగాటంగా పన్నుతున్న పన్నుగడలో ఇది ఒకభాగం తీసుకున్నగడను పాకిస్తాన్ కూడా ప్రోత్సహిస్తున్నది.

ప్రస్తుతం డిటెన్షనులో ఉన్న ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌గారినీ, తక్కిన పరిహార్థ నాయకులనూ వదిలిపెట్టి, ఆపిమ్మట పరిహార్థ ప్రాంతం భవిష్యత్తును గురించి జనవాక్య నిర్ధారణ జరిపించి చూడమని మౌలానాగారు పాకిస్తానును కోరారు. స్వతంత్ర ఫక్తూనిస్తాన్ సర్వరాష్ట్రాపనకు అనుకూలంగా నే వారు నిస్సందేహంగా తీర్పు చెప్పగలరని ఆయన గట్టి నమ్మకం వెలిబుచ్చారు.

కాశ్మీరు యుద్ధంలో పఠాన్లు పాకిస్తాన్ పక్షం వహించారన్న వార్తను మౌలానాగారు ఖండించారు. తమ సాంతరిమయంలో పరిశీలించి కాశ్మీరు ప్రజల విషయంలో కూడా స్వయం నిర్ణయానికి పఠాన్లు ఎక్కువ ప్రాముఖ్యత యిస్తారని ఆయన చెప్పాడు.

ఫక్తూన్ ఉద్యమం ఇండియా ప్రేరేపించిన కాపటిని పాకిస్తాన్ చేసిన ఆరోపణను మౌలానాగారు ఖండించారు. తమకు భారతప్రభుత్వం పట్ల ఎక్కడ స్వాతంత్ర్యం లేకుండాచేసి తమనాయకులను జైలులో ఖైదులలో బంధించి పాకిస్తాన్ తమ ఉద్యమాన్ని అణగద్రొక్కి వేయ జూస్తున్నారనీ, ఇండియాలోని తమ బోదరులతో పాటు వారి స్వాతంత్ర్య పోరాటంలో బలవంతులైన బ్రిటిషువారితో పోరాడ సాహసించిన పఠాన్ వీరులు, పాకిస్తాన్ ఎంత అటంకపెట్టినా తమ స్వాతంత్ర్యాన్ని తప్పకుండా సాధించి తీరుతారని ఆయన ఉద్ఘాటించారు.

మౌలానాగారు ప్రస్తుతం హజీన్ భారతి పర్యటనలో ఉన్నారు. తరువాత బెంగుళూరు వస్తారు. అక్కడి నుంచి మద్రాసు వస్తారు.

అనకాపల్లిలో మశూచి ఉధృతం

అనకాపల్లి, అక్టోబరు 6: ఈ ప్రాంతంలో మశూచి వ్యాధి యొక్కుడగా వ్యాపిస్తూన్నది. మ్యునిసిపల్ లెక్కల ప్రకారం ఈ ఋతువులో 208 మందికి వ్యాధి సోకినట్లు వారిలో 87 మంది మరణించినట్లు తెలుస్తున్నది. ఇంతకు పూర్వం, కేసంగిలో యీ రోగం వస్తూండెడిం, పోతూండడం జరిగేది. ఈ సంవత్సరం వర్షకాలంలో నే వుధృతంగా ఉన్నది. ఈ వ్యాధి యీ తాలూకాగ్రామాలలో నేగాక, విశాఖపట్టణం జిల్లా అంతటా ఉన్నట్లు తెలుస్తున్నది.

"బ్రిటన్‌తో సంప్రతింపులకు ఇప్పటికీ పర్షియా సిద్ధమే"

ఉపప్రధాని ఫతేమీ ఉద్ఘాటన: యంత్రాగారానికి బ్రిటిష్ మేనేజర్ నియామకానికి సుముఖత

సమితికార్యాలయం, అక్టోబరు 9. బ్రిటన్‌తో మానసంప్రదింపులు జరపటానికి పర్షియా సిద్ధంగా ఉన్నదని ఉపప్రధానిహుస్సేన్ ఫతేమీ నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో ఉద్ఘాటించారు. ఈ వ్యవహారంలో న్యాయరాజ్యసమితి 'మధ్యవర్తిత్వం'తో పని లేదని ఆయన ప్రకటించారు.

ఆంగ్లో-పర్షియన్ వివాదం మీద గురువారంనాడు జరగబలసిన సమావేశాన్ని వాయిదా వేయబలసి రావచ్చునని భద్రతామండలి అధ్యక్షుడు సమితి ఉద్యోగులకు సూచించినట్లు నేటి రాత్రి తెలియవచ్చినది. భద్రతామండలి ఆసమస్యపై చర్చ జరిపేటప్పుడు ఫ్రాన్సు బ్రిటన్‌ను పూర్తిగా సమర్థించగలదని ఫ్రెంచి మంత్రివర్గం నేడు నిర్ణయించినది. బ్రిటన్-ఈజిప్టు వివాదంలోకూడా బ్రిటన్‌ను ఫ్రాన్సు పూర్తిగా సమర్థించగలదని ఫ్రెంచి మంత్రివర్గం స్పష్టపరచినది.

పర్షియా ప్రధాని జాతీయ భద్రతామండలిలో తన దేశం తరపున వాదించే నిమిత్తం నిన్న ఇక్కడికి వచ్చారు. ఇంకా అవాక్కయ్యంగా ఉన్నందువల్ల ఆస్పత్రిలోనే ఉన్నారు. ఆస్పత్రికి ప్రత్యేక కాపలా ఏర్పాటు చేయబడ్డది. ఒక వీధి జాతీయొక్క జాతీయ సంపదలను దోచుకొనటంలో భద్రతామండలిని ఉపయోగించుకొనటానికి ఆంగ్లో-ఇరానియన్ కంపెనీ వాదాదార్లు నిశ్చయించటం సమ్మతిక్యంగా లేదని ఆయన విలేఖరులతో అన్నారు.

పర్షియా తుది ప్రతిపాదన ప్రకటన

సెప్టెంబరు 20వ తేదీ పర్షియా ప్రభుత్వం పంపగా బ్రిటన్ తిరస్కరించిన తుదిప్రతిపాదనపూర్తిపాఠాన్ని మాంచెస్టర్ గార్డియన్‌పత్రిక నిన్న ప్రకటించింది. ఆ ప్రతిపాదనవిషయమై బ్రిటిష్‌ప్రభుత్వం ప్రజలకు తెలియజేసినవివరాలు నిజంకాదనీ, ప్రభుత్వం ప్రకటన నిజాయితీగా కూడా లేదనీ ఆ పత్రిక రాజకీయవిలేఖరి ఆరోపించాడు.

"సూచనాత్మకం, సుస్థిరకరణ మొదలైన కార్యక్రమాలను నిర్వహించే శాఖకు ఒక విదేశీయ టెక్నిషియన్‌ను డైరెక్టరుగా పర్షియాప్రభుత్వం నియమిస్తుందని ఆ ప్రతిపాదన స్పష్టపరచినది. అందువల్ల, ఆ పదవిలో బ్రిటిష్ వ్యక్తిని నియమించే అవకాశాన్ని పర్షియా ప్రభుత్వం మిగిల్చియుంచినది. అంతేకాక పర్షియా రాజధానినుండి హుసేన్ అలా ఆ ప్రతిపాదనను బ్రిటిష్ రాయబారికి అందజేస్తూ, సమాధానం పదిరోజుల్లోగా బ్రిటిష్ వ్యక్తికే ఆ పదవిలో నియమించాలని పర్షియా ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నదని చెప్పి మాటల్ద్వారా హామీ ఇచ్చినట్లు కూడా తెలుస్తున్నది. ఈ అంశాలు పర్షియా పైఖరిలో అతిప్రధానమయిన మార్పును సూచిస్తున్నవి. కాని బ్రిటిషుప్రభుత్వంమాత్రం పర్షియా ప్రతిపాదనలో చర్చపడుతోన్నవే అంశాలేవని దానిని తోసిపేసినది.

(4-వ పేజీ చూడుడు)

భారతప్రభుత్వవిధానంపై పరిస్తూ స్వామీజీకి రాజేంద్రప్రసాద్ లేఖ

రాష్ట్రసత్వరనిర్మాణానికి ఆంధ్ర, తమిళకాంగ్రెస్‌లూ మద్రాసు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నెహ్రూ

గుంటూరు, అక్టోబరు 10: భారత యూనియన్ అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్‌గారివద్దనుండి స్వామీ సీతారాంగారికి నిన్న వచ్చిన లేఖ సారాంశాన్ని స్వామీజీ నేడు బహిరంగపరిచారు. 5 వ తేదీన ప్రసాద్‌గారు వ్రాసిన లేఖ సారాంశం:

"ఆంధ్రుల రాష్ట్ర సాధనను గూర్చి నాకుయింకా సందేహ మేమీ లేదు. శాసనపరమైన తేభారత ప్రభుత్వాన్ని ఆందోళన పరుస్తున్న యీ విషయంలో కొన్ని వివాదాలు వుండటమనేది మాత్రమే. ఆంధ్రరాష్ట్రం అంటూ ఒకటి ఏర్పరచిన తరువాత మళ్లీ ఏ విషయంలోనూ ఆందోళనలు బయలుదేరటానికి అవకాశం లేకుండా వివాదాలన్నీ రాష్ట్ర విభజనకు ముందే పరిష్కారం కావాలని భారత ప్రభుత్వం ఆశిస్తున్నది. విమర్శనీయమైన ప్రతి అంశాన్నిగూర్చి భారత ప్రధాన మంత్రి తగినంతగా ఆలోచించగలడనే నమ్మకం నాకు వున్నది. మీయా ఆంధ్ర మహాయజ్ఞంలోని మీ సహచరులూ పూర్తిగా ఆరోగ్యవంతులైనారని ఆశిస్తున్నాను."

నెహ్రూగారి లేఖ

గత 29 వ నెహ్రూ పంపినలేఖ బహిరంగ సుయిసందుకు బాధ్యతతీసుకొనదని స్వామీజీ యీ 8 వ నెహ్రూకు పంపిన తంతిలో పేర్కొన్నారు. అందుకు సమాధానంగా నెహ్రూగారు యీ 6 వ ఒక లేఖ వ్రాస్తూ అందులో లోగడ తమ లేఖాంశాలు పల్లడి అయినందుకు విస్మయాన్ని ప్రకటించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణానికి దోహదం చేయవలసిన బాధ్యత యీ ఆంధ్ర, తమిళ ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలదీ, మద్రాసు ప్రభుత్వానిదీ అయివున్నదని కూడా యీ లేఖలో నెహ్రూ పేర్కొన్నారు.

స్వామీజీ నేడు విషయాన్ని విడుచుతున్నారు.

16 వ విశాఖపట్టణంలో అఖిల ఆంధ్ర విద్యార్థి కన్వెన్షన్

ఆంధ్రరాష్ట్ర సాధన విషయంలో విద్యార్థుల పాత్రనుగురించి, రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న విద్యార్థుల ఆందోళనను సంఘటితపరచే విషయాన్ని గూర్చి చర్చలు జరిపి, భావికార్యక్రమం రూపొందించి నిర్ణయించేందుకు యీ 16 వ విశాఖపట్టణంలో అఖిలాంధ్రవిద్యార్థి కన్వెన్షన్ జరుగనున్న కార్యదర్శిని ఎల్. పుష్పబాయిగారు తెలుపుతున్నారు. కన్వెన్షన్‌కు స్వామీ సీతారాం, తెన్నేటి విశ్వనాథంగార్లు హాజరుకానున్నారు. ఆంధ్ర పోలీసిస్టు పార్టీ కార్యదర్శి కందాళ సుబ్రహ్మణ్యతిలక్, విశాఖజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి భద్రం, విశాఖజిల్లా ఆంధ్ర రాష్ట్ర సాధనసంఘ కార్యదర్శి బాలగంగాధర్ తిలక్‌గార్లు కూడా పాల్గొంటున్నారు.

ఉభయ విశాఖల్లో స్వామీజీ సంచారం

స్వామీజీ 16 వ విశాఖపట్నంలో జరిగే అఖిలాంధ్ర విద్యార్థిక కన్వెన్షను ఆరంభించి 17 నుండి 20 వరకు పుభయ విశాఖజిల్లాలలోనూ, తదనంతరం మిగిలిన ఆంధ్రజిల్లాలలోనూ పర్యటనచేయనున్నారు.

సరిహద్దుసంఘాన్ని వెంటనే ఏర్పరచాలి

భాషారాష్ట్రాల విషయమై నిజలింగప్పగారి అభిప్రాయం

హైదరాబాదు, అక్టోబరు 8: నేటి నుంచి ఆరుతేలలలోపల భాషారాష్ట్ర నిర్మాణం విషయమై ఒక నివేదికను తయారుచేసి పంపడానికి వెంటనే ఒక పరిహద్దు సంఘాన్ని నియమించాలనీ కర్నాటక ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులైన నిజలింగప్పగారు కోరుతున్నారు.

దవరా ఉత్సవాల సందర్భంగా యిచ్చిన పాయంత్రం జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా యిలా అన్నారు: "సదరు నివేదికను ఎన్నికల అనంతరం తొట్టతొలిసారిగా సమావేశమయ్యే కొత్త పార్లమెంటుకు నివేదించాలి. మద్రాసు, బొంబాయి నగరాల భవిష్యత్తును గురించిన ప్రశ్నను వాటి శేషంతో భాషా రాష్ట్రాలకొన్ని ఏండ్లకుముందే ఏర్పడివుండేవి. భాషారాష్ట్రాలకే విధేయుడ్కి పరిణామమైన బలాన్ని పెంపొందిస్తాయేగాని ఏ రాష్ట్రానికీ వేటాన్ని బలహీన పరచవు."

ఆంధ్రపత్రిక ప్రతినిధితో సంభాషణ

భాషారాష్ట్రాల విషయమై ఆంధ్ర పత్రిక విలేఖరితో మాట్లాడుతూ నిజలింగప్పగారిలా చెప్పారు: "భాషారాష్ట్రాలు ఎంతత్వరగా ఏర్పడితే అంతే మంచిది. ఈభాషారాష్ట్ర సమస్య

(2 వ పేజీ చూడుడు)

తమిళనాడులోకంటే ఆంధ్రలోనే ఎక్కువప్రాజెక్టులను సంకల్పించాం

కోరంగి ప్రాజెక్టు ప్రారంభోత్సవ సందర్భంలో మంత్రి భక్తవత్సలంగారి ప్రకటన

ప్రాజెక్టు ప్రయోజనాన్ని వివరిస్తూ తిరుమలరావుగారి ప్రసంగం

కాకినాడ, అక్టోబరు 8: "ఇన్నిసరులూ, యిన్ని కొండలూ, యింతసారవంతమైన భూమీ వున్న మన దేశంలో ప్రజలకు తిండి దొరకటం లేదంటే నిజంగా ఆశ్చర్య పడవలసిన విషయమే. దీనికి కారణం మనకున్న సహజ సంపదను మనం సద్వినియోగం చేసుకోలేక పోవటమే." అని కేంద్ర ఆహారశాఖ ప్రధానమంత్రి మొదలికంటి తిరుమలరావుగారు నిన్న మధ్యాహ్నం మల్లవరం సమీపంలో జరిగిన కోరంగి దీవి ప్రాజెక్టు ప్రారంభ సభకు అధ్యక్షత వహించిన సందర్భంలో అన్నారు. వారింకా యిలా అన్నారు: "నీటి వనరులను సద్వినియోగంచేసి ఆహారోత్పత్తిని అధికంచేసే అవకాశం పుష్కలంగా మన దేశానికి ఎంతైనా వున్నది. సంకేధారా ప్రాజెక్టువల్ల 2 లక్షల టన్నుల అదనపుపంట పండించవచ్చు. పెద్దాపురం తాలూకా ఏలేరుకు ఎగువన రిజర్వాయరు కడితే 80 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. కృష్ణాజిల్లాలో కొల్లేరు పరస్సుపై డ్రెయినేజి కడితే 35 వేల ఎకరాలు సాగు అవుతాయి. కోట్లకు కోట్లు ఖర్చు పెట్టి పెద్ద ప్రాజెక్టులు కట్టడంకంటే చిన్న చిన్న ప్రాజెక్టులకే పూనుకోవటంవల్ల తక్షణమే అధికారోత్పత్తి జరుగుతుంది. చిన్న స్కీములను నిమిత్తం కేంద్ర ప్రభుత్వం వద్దనుండి రు. 5 కోట్లు తేగలం. త్రాగేందుకు నీరులేని యీ ప్రాంతవాసులకు యీ ప్రాజెక్టు నిర్మాణంతో మంచి రోజులు వచ్చాయి. పరిపాలనా చక్రంలోవున్న అడ్డులను అధిగమించి మద్రాసు ప్రభుత్వం స్పెషల్ డివిజన్‌ను ఏర్పరచి రెండేండ్లలో యీ ప్రాజెక్టును పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను."

ప్రాజెక్టు శంఖుస్థాపన చేయ వచ్చిన పల్లికి కక్కున్నాళ్ళు మంత్రి భక్తవత్సలం గారు గాంధీజయంతి, దసరాలతోకలిసి ఈ ప్రాజెక్టుప్రారంభోత్సవం జరుగుతున్నందుకు స్థానిక ప్రజల ఆనందోత్సాహంలో తామూ పాలు పంచుకొంటున్నామన్నారు. కొద్దిఖర్చుతో 40 ఏండ్లనాడే జరిగి వుండవలసిన యీ ప్రాజెక్టు యింత కాలం కాలయాపన పడివున్నందుకు విచారాన్ని వెలిబుచ్చారు. వారింకా ఇలా చెప్పారు. "నీటికి యిప్పుడు తగినంత డబ్బుకానీ, సాంకేతిక నిపుణులు సిబ్బందికానీ లేదు. పాధనపామగ్రి కూడా దొరకటం కష్టంగా నేవున్నది. అధికారోత్పత్తి కార్యక్రమంలో 800 నీటివనరుల ప్రణాళికలు తీసుకొన్నాము. కేంద్రప్రభుత్వం 1952 లోపూర్తిఅయ్యే ప్రణాళికలే మేము అమలు తిన్నూ, మిగిలినవాటికి ఆటంకాలు చెపుతున్నారు. మనకష్టాలు కూడా గుర్తించి నిబంధనలను సడలించాలి. 5 ఏండ్లలో పెట్టుబడిఖర్చుకు రూ 45 కోట్లు కావాలి. ఇందులో రూ 18 కోట్లు ఋణంచేశాం. మందవర్ష ప్రణాళిక మనుసరించి మనరాజధానికి రూ. 187 కోట్లు కేటాయించారు. అందులో నీటివనరులకు గాను రూ 80 కోట్లు వ్యయంకాబోతున్నాయి.

"మద్రాసు ప్రభుత్వం కడుపారా బుద్ధితో వ్యవహరిస్తున్నదని కొందరు విమర్శకులు ఆరంభించారు. వీరికి అసలు విషయాలు తెలియవు. మద్రాసు ప్రభుత్వం ఆంధ్రదేశంలో 147 పెద్దవి, 81 చిన్నవి స్కీములు తలపెట్టింది. వీటికి ఖర్చు రు 3 కోట్లు; ఆయకట్టు 1 లక్షయెకరాలు; పంటఅందజా 68 వేల టన్నులు. ఇవికాక చెరువులఅభివృద్ధికి 388 స్కీములున్నాయి. వాటికి ఖర్చు రు 18 లక్షలు. అధికారోత్పత్తి కార్యక్రమానికి రు 114 లక్షలు ఖర్చు. తమిళప్రాంతంలో 99 పెద్దవి; 49 చిన్నవి స్కీములు. వీటికి ఖర్చు రు. 1½ లక్ష. ఆయకట్టు 68 వేల ఎకరాలు పంటఅందజా 87 వేలటన్నులు. చెరువుల అభివృద్ధికి 868 స్కీములు. స్వయం రు. 22 లక్షలు. అధికారోత్పత్తికి రు 68 లక్షలు ఖర్చు. ఈ పై అంకెలనుబట్టి మాన్తే మద్రాసు ప్రభుత్వం ప్రాంతీయాభిమానాలకు ఎంతో అతీతంగావున్నదీ అర్థమౌతుంది.

"ఇక గోదావరి, కృష్ణా జలాలు, పెద్ద ప్రాజెక్టులనుగూర్చి తగవులు, దీర్ఘాలోచనలు జరిగినమీదట జయప్రదంగా ముగిశాయి. నీటి పంపకాన్ని గురించి సమాధానానికి రావలసివున్నది.

(4-వ పేజీ చూడుడు)

కాశ్మీర్ మౌల్వీ దారుణ హత్య

—(o)—

పాకిస్థానీల దుండగం

శ్రీనగర్, అక్టోబరు 10: యుద్ధవిరమణ గీటు కు తూర్పున భారత భూభాగంలో గ్రామమైన అమ్మోహీ మసీదు ఇమామ్‌ను పాకిస్థానీలు హత్య చేశారని ఇక్కడికి వార్త వచ్చింది. ఈ సందర్భాన ఈ క్రింది సంగతులు తెలిసినవి. ఇటీవల పాకిస్థానీలు అమ్మోహీపై దాడిచేసి ఇమామ్ భార్యను, కూతురిని ఎత్తుకొని పోయారు. వారిని తిరిగి యివ్వవలసిందని కోరడానికి ఇమామ్ యుద్ధవిరమణ గీటు కు దాటి వెళ్ళగా పాకిస్థానీలు ఆతనిపై బలంగా కొట్టారు. ఆ గాయంతో ఆతడు మరణించాడు. మౌల్వీ కవాన్ని తమకు వప్పజెప్పాలనీ స్థానికులు కారుల కోరగా ఆకోర్కెను పాకిస్థానీలు నిరాకరించారు.

కోరంగి ప్రాజెక్టు

ప్రాజెక్టు ప్రయోజనాన్ని వివరిస్తూ తిరుమలరావుగారి ప్రసంగం

కాకినాడ, అక్టోబరు 8: "ఇన్నిసరులూ, యిన్ని కొండలూ, యింతసారవంతమైన భూమీ వున్న మన దేశంలో ప్రజలకు తిండి దొరకటం లేదంటే నిజంగా ఆశ్చర్య పడవలసిన విషయమే. దీనికి కారణం మనకున్న సహజ సంపదను మనం సద్వినియోగం చేసుకోలేక పోవటమే." అని కేంద్ర ఆహారశాఖ

గంటల పంచాంగం

ఖర సం॥ ఆశ్వయుజ శు॥ ఏకాదశి
1951 సం॥ అక్టోబరు 11 గురువారం
॥ ఏకాదశి ప 10-41 ధని వ 12-0
క్షత్రం పూ 6-57 ల 8-30 సు.
॥ ద్వాదశి అక్టోబరు 12 శుక్రవారం
॥ ద్వాదశి వ 9-8 కన వ 11-11
క్షత్రం పూ 5-36 ల 7-0 సు.

ఆంధ్రపత్రిక

ఒడలేయని యొడనరించిన పరమం,
యుక్రియను తన పనులందుకు కగు జా
తీయంబగు కవిపేయుకునికి నమాయుకుడు
కరమదరక్షణమగుం కెంపన్ (మహాధారశీమ)

ఖర సం॥ ఆశ్వయుజ శు॥ ఏకాదశి
గురువారం

ఈజిప్టు - బ్రిటన్ సంబంధాలు

సూయెజ్ సమస్యపై వర్ధిల్లియా కో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి తొలగుత్థమని ఒక పరిష్కారానికి రాకపూర్వమే, మధ్యప్రాచ్య వ్యవహారాలలో బ్రిటన్ కు మరొక క్లిష్టసమస్యను ఎదుర్కొవలసివచ్చింది. ఈజిప్టు ప్రధాని నాహస్ పాషా తన ప్రభుత్వం 1936 నాటి ఆంగ్లో - ఈజిప్షియన్ ఒప్పందాన్ని రద్దు చేయడానికి సంకల్పించిందనీ, ఈజిప్టును, సూడాన్‌ను ఏకం చేసి సూడాన్‌కుకూడా ఫరూక్‌నే రాజుగా చేయదలచిందనీ శాసనసభలో రెండు తీర్మానాలను మొన్న సోమవారంనాడు ప్రతిపాదించారు.

ఇది బ్రిటనుకు తలవనితలంపుగా తారసిల్లిన సమస్యకాదు ఇప్పటికి రెండు సంవత్సరాల క్రిందటే బ్రిటనుకు, ఈజిప్టుకూ మధ్య 1936 నాటి ఒప్పందం సవరణ విషయంలోనూ, నైల్ నదీప్రాంత ఏకీకరణ విషయంలోనూ రాయబారాలు సాగుతూనే వచ్చినవి.

అత్యంత ప్రధానమైన ఈ రాజకీయ సమాలోచనలు ఎంత కాలానికి విస్పష్ట పరిణామానికి రానికారణంచేత, ఇది తమ స్వతంత్ర ప్రతిపత్తికీ, ఆత్మగౌరవానికీసంబంధించిన వ్యవహారం కాబట్టి ఈజిప్టు స్వతంత్రించి ఇప్పుడు ఈనిర్ణయానికివచ్చింది.

"అణురాజ్యాలవల్ల ఏర్పడిన ముప్పు కారణంగా 1936 లో సూయెజ్ కాల్వ రక్షణ విషయమై బ్రిటన్ ఈజిప్టులు ఈ ఒప్పందాన్ని చేసుకోవలసి వచ్చింది. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో అణురాజ్యాలు పరాభూతమై ఐక్యరాజ్యసమితి స్థాపన జరగడంతో ఈ ముప్పు పూర్తిగా తొలగిపోయింది. కాబట్టి ఇప్పుడు ఒడంబడికతో నిమిత్తమే లేదు," అని చెప్పి, ఈజిప్టు ప్రధాని నాహస్ పాషా శాసన సభలో తన ప్రభుత్వ చర్యను సమర్థించుకున్నారు

ప్రస్తుతం బ్రిటన్ ఈజిప్టుల సంయుక్త అధ్వర్యంకింద సమష్టి అధినివేశ ప్రాంతంగా వున్న సూడాన్ రాజకీయ భవిష్యత్తును కూడా ప్రధాని నాహస్ పాషా ఇదే ప్రకటనలో నిర్దేశించారు. సూడాన్ రాజకీయ భవిష్యత్తును రాజ్యాంగ పరిషత్తు ద్వారా సూడాన్ ప్రజలే నిర్ణయించుకుంటారనీ, దానికి ఒక శాసనసభ, ప్రత్యేక మంత్రి వర్గం వుంటవనీ, ఐతే దాని విదేశ వ్యవహారాలు, రక్షణ బాధ్యత ఫరూక్ రాజువారం కాగలవనీ నాహస్ పాషా స్పష్టపరిచారు.

ఆంగ్లో-ఈజిప్షియన్ ఒప్పందం విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం ఈజిప్టాంతంలోపుగానే కొత్త ప్రతిపాదనలు చేయదలచి వున్న సమయంలో ఈజిప్టు ప్రభుత్వం ఈ ఏకపక్ష నిర్ణయానికి దిగడం బ్రిటిష్ రాజకీయవర్గాలకు కొంత ఆశ్చర్యాన్ని, విచారాన్ని కలిగించడం సహజమే. మరొక రెండు వారాల వ్యవధిలో రానున్న దేశవ్యాప్త ఎన్నికలలో నిమగ్నమైన బ్రిటనుకు కెయిరో ప్రభుత్వంచేసిన ఈ నిర్ణయం కొంతవరకు సంకటంగా, బాధాకరంగా తోచినా తోచవచ్చు.

ఏది ఏమైనప్పటికీ, ఇంతి ప్రధానమైన సమస్యను పరిష్కరించడంలో బ్రిటను జాప్యం చేసినందువల్ల అనవసర మనస్తాపాలకు అశాంతికి దారి తీస్తుంది కాని, వ్రయోజనమేమీ చేకూరబోదు. పరిస్థితులు ప్రతికూలించడంవల్లగాని, మరేకారణాలవల్లగాని దూరప్రాచ్యంలో ఒక మహా సామ్రాజ్యాన్ని ఋద్ధిపూర్వకంగా వదలివేసి ప్రశంసార్హమైన రాజనీతి పరిజ్ఞానాన్ని ప్రదర్శించిన బ్రిటను, మధ్యప్రాచ్య సమస్యల పరిష్కార విషయంలో కూడా అదేమార్గ దృష్టినీ, విశాల దృక్పథాన్నీ, ఔదార్యాన్నీ కనబరుస్తుందనే ఆశించవచ్చు.

1936లో నాజీ జర్మనీ, ఫాసిస్టు ఇటలీలవల్ల మధ్యప్రాచ్యానికి ముప్పు ఏర్పడితే, ప్రస్తుత పరిస్థితులలో సోవియెట్ రష్యావల్ల, దాని అండన చేరిన ఉపగ్రహ రాజ్యాలవల్ల ముప్పు వుండనే వున్నదని బ్రిటిష్‌వారు నాహస్‌పాషా వాదనకు ప్రతివాదన లేవదీయవచ్చు ఈ ప్రతిపాదనలో వున్న బలాన్ని ఎవరూ కాదనలేరు కూడా.

ఐతే, ఎప్పటికప్పుడు ఉప్పతిల్లే కొత్త ప్రమాదాలను వాటికి అనుగుణమైన నూతన దృక్పథంద్వారా ఎదుర్కోవాలిగాని, పాత తాంత్రికాలవల్ల, పాచికలవల్లా ప్రయోజనం శూన్యమే అవుతుంది

కెయిరోలోని బ్రిటిష్ రాయబారి సర్ రాల్ఫ్ స్టీవన్స్ కార్యాలయం లో అమెరికన్, ఫ్రెంచి, టర్కిష్ రాయబారులున మా వేళ మైన మధ్యప్రాచ్య రక్షణ విషయంలో ఈజిప్టుకు సమానప్రతిపత్తి నిచ్చే ఒక పథకాన్ని గురించి చర్చించినట్లు వార్తలు తెలుపుతున్నవి. బ్రిటన్-ఈజిప్టు వ్యవహారాలు శృతి మించిపోకుండా కొత్త ఏర్పాటుకు రావడంలో ఈ పథకం ఎంతవరకు సహాయపడుతుందో చూడాలి

బ్రిటిష్ చెప్పుచేతలలో వున్న కామన్వెల్తును పరస్పర సహకారభావ సమన్వితమైన వ్యవస్థగా మార్చివేసిన అట్లీ ప్రభుత్వం ఈజిప్టు జాతీయ ఆశయాలను సఫలీకృతం చేయడంలోకూడాసమయస్ఫూర్తిని, సామరస్య సద్భావాలను చూపవలసిన సమయ మిది.

భారతదేశంలో అమెరికా రాయబారి

వాషింగ్టన్, అక్టోబరు 9: భారతదేశంలో కొత్త అమెరికన్ రాయబారిగా హెన్రీ అమెరికన్ నేటి సాయంకాలం ధృవపరిచింది. ఈ కొప్ప పదవిని నిర్వహించడానికి కాల్సుకు కల యోగ్యతలనుగూర్చి సభవారు ఆనేక గంటల పర్యంతము చర్చించి ఆఖరుకు ప్రెసిడెంటు ట్రూమన్ నామినేషను ధృవపరిచారు.

క్రొత్త భారత నౌకాదళాధిపతి రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 8: భారత నౌకాదళాధిపతిగా నియమితుడైన వైస్ అడ్మిరల్ పైజీ భార్యా సమేతంగా నేటి సాయంకాలం బొంబాయినుండి ఫ్రాంటియర్ మెయిలులో యిచ్చటికి వచ్చారు.

మౌంట్ బాటెన్ దౌత్యం....(17)

తానే పాకిస్తాన్ గవర్నర్ జనరల్‌గా ఉండాలని జిన్నా పట్టుదల

కాంగ్రెస్ ఆహ్వానంపై మౌంట్ బాటెన్ భారత గవర్నర్ జనరల్‌గా ఉండిపోవడానికి కారణాలు

వైస్రాయిభవనం న్యూఢిల్లీ.
2 జూలై 1947, బుధవారం.

అధినివేశాల బిల్లును ఇప్పుడు భారత స్వాతంత్ర్య చట్టం అని కొత్త పేరు పెట్టారు. దాని ముసాయిదా ఢిల్లీకి చేరింది. వైస్రాయి భవనంలో చెలరేగిలోనూ కూర్చుని కాంగ్రెసువారు, లీగువారు ఈ బిల్లును పరిశీలిస్తున్నారు. ఈ బిల్లు స్వరూపం ఎట్లావుందో, స్వయంగా చూస్తేనే గాని, గవర్నర్ జనరల్ పదవి విషయంలో తాను ఎట్టి నిర్ణయానికిగాని రాలేనని జిన్నా ఇంతవరకూ తిప్పించుకుంటూ వచ్చాడు ఇప్పుడు ఇది అందినతర్వాత, తన ఆప్తమిత్రులతో కొందరితో ఈ పదవినిగూర్చి చర్చించవలసిన అవసరం వుంది కాబట్టి, ఇప్పటప్పుడే ఏమీ చెప్పలేనని కేకురిస్తూవస్తున్నాడు.

దైయ్యాలు ఏదోచేయగా, ఏసుసులు దగ్గాయన్న పామెతకు అనుగుణంగా, ఎట్లా అయితేనేమి? జిన్నా తన విషయంలో తన అభిలాషను ఎటువైపుకు పడుకుతున్నది వెల్లడిచేసాడు. జిన్నా ఆరాటకరణం జిన్నా వైపుకే వంగిపోయింది. ఈ విధంగా తన్ను తానే పాకిస్తాన్ గవర్నర్ జనరల్ గా వరించుకొని గూడా జిన్నా, మౌంట్ బాటెన్‌ను అధి గవర్నర్ జనరల్ పదవిని వహించమంటూ వచ్చాడు. పాకిస్తాన్‌కు చేసు గవర్నర్ జనరల్‌ను; ఇండియాకు ఎవరో అవుతారు; ఈ ఇద్దరికీ అతీతమైన స్థానం ఒకటి మీరు వహించండి అని జిన్నా మౌంట్ బాటెన్‌కు ఒక సూచన చేసాడు. ఇప్పుడు పాకిస్తాన్ గవర్నర్ జనరల్ గా తన్ను తానే వరించుకోవడం, తనకు ఇష్టమైనదేదీ కాదని అందరికీ నచ్చ చెప్పాలనికూడా ఆయన ప్రయత్నం చేసాడు. ఇదివాకు ఇష్టమైనదేదీ కాదు. వాకు కూర్చిన స్నేహితులు చేసిన బలవంతాన్ని బట్టి ఇట్లా చేయవలసి వచ్చింది అంటూ వచ్చాడు. కాని ఆ కూర్చిన స్నేహితులెవరో బ్రహ్మదేవుడికే తెలియాలి. మనవ్యులకు తెలిసిన ఆ స్నేహితులెవ్వరుగాని, ఆయనకు ఇట్టి సలహాను ఇచ్చినట్లు కన్పించదు. పైగా గవర్నర్ జనరల్ గా తలయించే అధికారం కన్నా, ప్రధాన మంత్రిగా వుంటేనే ఎక్కువ అధికారాలు చలాయించ వచ్చునని, అందువల్ల గవర్నర్ జనరల్ పదవిని వరించవద్దని వారు సలహా ఇచ్చిన సూచనలుగూడా కన్పిస్తున్నాయి. అదీకాక ఆర్మీ, అప్పుల పంపకం విషయమై ఆలోచించినా, మౌంట్ బాటెన్ సమిష్టి గవర్నర్ జనరల్ గా వుంటే పాకిస్తాన్‌కు ఏ విధంగా అది లాభదాయకమౌగూడా ఈ స్నేహితులు జిన్నా ఎదుటకు తెచ్చారు. విధిజనయిన వెంటనే ఎక్కువపాలు పంచుకొనేది గనుక ఇండియా, నిరిసంపదలతో అది అతలాకుతలమౌతుంది. పాకిస్తాన్‌కు గూడా అట్టి యోగ్యత పట్టాలంటే, మౌంట్ బాటెన్ సమిష్టి గవర్నర్ జనరల్ గా వుండటం ఉత్తమం అని స్నేహితులంతా జిన్నాకు సలహా ఇచ్చారు.

మౌంట్ బాటన్ ఈ అవసరంలో నిర్యోగసూటంగావున్నాడు. ఇప్పుడు నీవు నీవు గవర్నర్ జనరల్ గా వరించుకోవడం పాకిస్తాన్ ఎంతవస్థానికి గురికావలసివస్తుందో తెలుసు కోని చేసినపనేనా అని జిన్నాను అడిగారు. అందువల్ల కొట్లకొలది నష్టం కల్గవచ్చు అయితే ఏం? ఆగస్టు 15 న తాను పాకిస్తాన్‌కు గవర్నర్ జనరల్ కావలసిందే నని జిన్నా జవాబు ఇచ్చాడు. మీరు ఇండియాకు గవర్నర్ జనరల్ గా వుండటానికి అభ్యంతరంలేదు. అందువల్ల, ఈ రెండు అధినివేశాలూ గూడా బాగుపడతాయి అని మౌంట్ బాటన్ అర్థించాడు.

ఇన్నేళ్ళబిడిలో ఉదయం తోచ్చిన్నరకు వైస్రాయి ఉద్యోగిబృందం అవసరమైనమేరకు ఏర్పాటు చేసారు. ఇప్పుడు జిన్నా నిర్ణయంవల్ల ఏర్పడిన లలితాతిలలితమైన విషయం వ్యవహారం నుంచి వైస్రాయి బయటపడటానికి అయిన మార్గాలను గూర్చి సమాలోచనలు జరిగాయి. మౌంట్ బాటన్ వచ్చి స్వయం ప్రతిపత్తిగా పూనుకోక పూర్వమే, ఏదో ఒక మార్గం ఆలోచించి, మీనాలతో ఏమిటని ఆయన ఆడగ్గానే ఉచిత మర్యాదంగా ఆసలహాను ఇవ్వడానికి వీలుగా సర్వవ్యవహారాన్ని అతలాడించ కలసిందిగా ఇస్మే ఉద్యోగి బృందాన్ని కోరారు.

జిన్నా నిర్ణయం ఫలితాలు

గవర్నర్ జనరల్ పదవి విషయమైన వ్యవహారాన్ని జిన్నా ఒక కక్షగా పడిపినట్లు పడిపాడు. ఎప్పుడేది చేస్తాడో ఎవ్వరికీ తెలియలేదు. చివరికి ఆచేయడం అంటూ వచ్చేటప్పటికి ఏదిచేస్తేఅందరికీ ఆశ్చర్యం కల్గుతుందో, దాన్ని చేపాడు విషయం అంతా తేలేకాకోట్టు పదవిని విధిగా ఏకార్యమతి అయివుండి ఉం, అం ఈకక్ష అంతాతడిచింది. జిన్నా బొమ్మ గవర్నర్ జనరల్ పదవికంటే అధికారి ధూర్యహుడు, ఉన్నత స్థానీయుడు అయిన ప్రధాని మంత్రిపదవిని ఆయన వహిస్తాడని మేమంతా అనుకుంటూ వచ్చాం. ఇక ఈభావాన్ని మనస్సులో పెట్టుకొని, ఆయన ముందువెనక ఎట్లావుంటుందో కల్పన నకు దిగి, మౌంట్ బాటన్‌కు రెండు అధినివేశాలకు సమిష్టి గవర్నర్ జనరల్ గా వుంటేబాగుంటుందని, స్వీయ లాభాన్ని ఎరుకున్నవాడు గనుక, కోరకలడని మీ డా కొన్ని భావాలను పెంచుకున్నాం. ఇప్పుడు ఇట్లా జిన్నా తన్ను తాను పాకిస్తాన్ గవర్నర్ జనరల్ గా వరించుకుంటాడని, మౌంట్ బాటన్‌కు ఒక్క కాంగ్రెస్ ఆహ్వానం మాత్రమే దక్కుబడి అవుతుందని మేము కలలోగూడా అనుకోలేదు.

ఎవ్వరు అనుకోనివిధంగా ఈ పరిస్థితిఅంతా ఈ విధంగా తారసిల్లింది ఇక ఇప్పుడు కాంగ్రెస్ ఆహ్వానాన్ని అంగీకరించి, ఇండియాకు గవర్నర్ జనరల్ గా వుండిపోవడానికి మౌంట్ బాటెన్ అనుమతించడమే యోగ్యమని అందరి మనస్సుల్లోనూ ఆడింది. ఈ పరిస్థితిలో మౌంట్ బాటెన్ అనుసరించదగిన మార్గాలేమిటికి అని ఆలోచించగా, ఆలోచించగా తోచేమార్గాలు ముఖ్యమైనవిగా కన్పించాయి.

(1) జిన్నా పాకిస్తాన్ గవర్నర్ జనరల్ పదవికి ఆమోదించడం; తాను ఇండియాకు గవర్నర్ జనరలుగా వుండిపోవడం.

(2) జిన్నా నిర్ణయాన్ని ఆమోదించడం; కాంగ్రెస్ వారిని పిలిచి, ఇండియాకు తన్నుగాక, వేరే ఇంకో మనిషిని గవర్నర్ జనరల్ గా ఎంచుకోవలసిందిగా సలహా ఇవ్వడం.

(3) ఇండియాకు, పాకిస్తాన్‌కు మౌంట్ బాటెనే గవర్నర్ జనరల్ గా వుండగల ఒక ఉపాయాన్ని ఆలోచించడం; ఈ ఆలోచించడంలో గూడా జిన్నా కోరిక భగ్నం కాకుండా, పాకిస్తాన్‌మీద అతిని ఆధిపత్యం చలాయించకుండా ఆయ్యేటట్లు చూడటం.

ఈ లోపుగా నేను లండన్‌కు ఒక తంతిమార్గము పంపాను. ఈ విషయం స్టాండర్డ్ పత్రిక సంపాదకుడు, ఇక్కడి ఇండియాలో ఏమి జరుగుతున్నది తెలుసుకోడానికిగాను ఒక విలేఖరిని అతని పత్రికకరిపుగ పంపేటట్లు చూడవలసిందిగా ఈ తంతిలో లండన్‌కు ఒక సూచన చేసాను. ఈ పత్రిక చేదర్ బ్రూక్ది. అది ఒక సంపాదకీయం వ్రాసింది. అది పట్టి చేదబ్రూక్‌గా వుంది. ఇండియాను రెండు అధినివేశాలుగా ఎట్లాగూ చేస్తున్నారు గదా! అట్లా కాక, ఒక అధినివేశంగా దాన్ని వుంచి, రాజాగారిపట్ల అది పామంతిభావాన్ని వహించి వుంటేబట్లు మాడగల రాజకీయ నేతృత్వం మనకు కొరవడిపోయిందని భావించడం అసంగతంగా కన్పిస్తున్నది అని ఈ సంపాదకీయంలో వుంది. ఇదికాక 'బాల్కన్ నైజేషను' 'ప్రతీప ప్రయోగం' అన్నట్టిమాటలు దీనివెంబడి పదేపదే పుట్టి వున్నాయి. ఆఖరికి ఇండియా పాకిస్తాన్‌లకు ఇస్తున్న యీ స్వాతంత్ర్యాన్ని, రాజకీయం పేలంపాటక్రింద యీపనింగ్ స్టాండర్డ్ పత్రిక జనుకట్టింది. చేదర్ బ్రూక్‌కు మతవాద రాజకీయాలంటే అభిమానం. పశ్చిమ దక్షిణభారత ఖండాలలో అయితే, ఇట్టి రాజకీయపాత్రాజ్యం వెల్లుబుకోవడానికి ఆయనకు ఎట్టిఅభ్యంతరమున్నా లేదు ఇప్పుడు ఇప్పటి ప్రాచ్యదేశాలలో గూడా అట్టిమతవాద రాజకీయప్రభావిని ప్రదర్శించడంఅంటూ వచ్చేపరికి ఆయనకు పొడుచుకుపడుతున్నది. నిజంగా ఆయనకిట్టి పయనీయం. ఆగోలంతా మనకెందుకు? స్వయంగా ఆయన పత్రికనిలేఖలేవచ్చి ఏమిజరుగుతుందో చూచిపోతే, అదే పదివేలు. అందుకోసమే యీ తంతిని లండన్‌కు పంపాను.

వైస్రాయి ఉద్యోగిబృంద సమావేశం

వైస్రాయిభవనం న్యూఢిల్లీ,
8 జూలై 1947 గురువారం:

ఇవ్వాళ్ళజరిగిన ఉద్యోగి బృంద సమావేశంలో మౌంట్ బాటెన్‌గూడా పాల్గొన్నాడు. గవర్నర్ జనరల్ వ్యక్తిగా తాను గూర్చి ఒక్కొక్కరిని తిమ తమ అభిప్రాయాలేమిటో చెప్పవలసిందని అందరినికోరారు. వాదాపుగా అందరుగూడా కాంగ్రెస్ ఆహ్వానాన్ని అయన అంగీకరించడమే యోగ్యమని సలహాఇచ్చారు. అట్లాఅంగీకరించడంలో ఇండియా పాకిస్తాన్‌ల మేలు కోరగా, బ్రిటన్‌యొక్క మేలుకు గూడా పాటించినట్లు అవుతుందని అన్నారు. ఉద్యోగిబృందం ఇంతిగా అభిప్రాయపడినా కొట్టు పదవిని విధిగా ఏకార్యమతి అయివుండి ఉం, అం గొప్పదా! గవర్నర్ హోదా గొప్పదా! అన్న ప్రశ్నని మీద ఆధారపడిమాత్రం కాదు.

"అట్లాగాక ఆగస్టు 15 న తేదీవాడు తాను గవర్నర్ జనరల్ పదవిని కాంగ్రెసు ఆహ్వానాన్ని పురస్కరించుకొని స్వీకరించక, వేరే ఇంకో వ్యక్తి చేతుల్లో దానిని వుంచి పోయి పట్లయితే, అది ప్రవాహాన్ని బడిపోయి పట్లే అవుతుంది. కాని, కాంగ్రెస్ సరతులు ఏమీ విధించకుండా ఈ ఆహ్వానాన్ని పంపింది అన్న విషయాన్ని గుర్తుంచుకుంటే, ఆ ఆహ్వానాన్ని తిరస్కరించడం వల్ల బయలు దేరే విమర్శ జాతిరక్షక ఎంత తీవ్రంగా వుంటుందో చేరే చెప్పవక్కరలేదు. చూసారా! ఈ మౌంట్ సగంపని చేసి, తక్కిన సగాన్ని గాలికి వదిలిపెట్టి పోయాడు. ఆలోపటంగూడా ఎప్పుడు బయట పడి పోతాడా అన్నట్లుగా పోయాడు అని ఇప్పుడేకాదు, ముందు కాలంలో గూడా అడిపోస్తారు."

ఈ సమావేశంలో కెన్నెల్ క్లబ్బు భవిష్యత్తును గూర్చి చర్చలు గూడా జరిగాయి. ఇండియాను విభజిస్తున్నారు గనుక, ఈ కెన్నెల్ క్లబ్బును గూడా విభజించాలా, అక్కర్లేదా అన్న విచారం ఒకటి బయలుదేరింది. పైనికాక్యాలయం, దేశం వలుమూలలనుండి, ఈ క్లబ్బు కాలూకు అఖిల భారత శాఖలు వ్రాసిన ఉత్తరాలతో నిండిపోయివుంది ముందుగతి ఏమిటికి అన్నదే ఈ ఉత్తర అన్నింటిలోను వున్న విషయం.

ఆంధ్ర నాయకులలో ఐకమత్యం

వెంకట్రావుగారి ప్రకటన

విజయవాడ, అక్టోబరు 7. మద్రాసు రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ కళా వెంకటరావుగారున్నూ, పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి భక్తవత్సలం గారున్నూ ఈ వేళ కలకత్తా మెయిల్లో తూర్పు గోదావరి జిల్లాకు వెడుతుండగా త్రోవలో విజయవాడలో పౌరులు వారికి స్వాగతమిచ్చారు.

ఆంధ్రరాష్ట్రం విషయమై శ్రీ కళా వెంకటరావుగారిని ప్రశ్నింపగా విభజన సంఘ శిఫారసులు/ ప్రకారం రాష్ట్రం త్వరలోనే యేర్పడ గలదని, అది వనుక నే మనమంగీకరించి వుంటే యీపాటికి రాష్ట్రమే వచ్చియుండెడిదని మనలోని అనైక్యతే మన సన్నిని విధములా పాడుచేయగలదని తెలిపారు. టంగుటూరి ప్రకాశంగారి ఆరోగ్యము యింకనూ సరిగా లేదని, మరల నిన్న తాము బాపులపాడే టప్పుడుయాడగా జ్వరము వచ్చినదనిన్నీ, అయికమత్యమును గూర్చి తిమ ప్రయత్నము సాగుతున్నదని వెంకట్రావు గారు తెలియజేశారు. కాంగ్రెసుఅధ్యక్షులు యొన్నికల జాబితాను గూర్చి ప్రశ్నింపగా, ఆ విషయం తమకేమీ తెలియదని అంతా ఆంధ్ర పార్లమెంటరీబోర్డు వారిదేనని అన్నారు.

పులిచింతల ప్రాజెక్టు

మంత్రి భక్తవత్సలంగార్నీ మా విలేఖరి సందర్శించి పులిచింతల ప్రాజెక్టును గూర్చి చీఫ్ యింజనీయరుగారిపోర్టు విషయమై ప్రశ్నింపగా, తాము ఎప్పుడున్నా ఆ ప్రాజెక్టుకు వ్యతిరేకులము గాము, యేమని కైనను రాష్ట్రప్రభుత్వము సుముఖముగా నే యుండువని కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులపై నిర్మాణ మాధారపడి యుండునని సమాధానమిచ్చారు.

శ్రీ సాంబి రామమూర్తిగారి హయాములోకూడా దీని విషయమై అర్జీజరిగినదని, పులిచింతల ప్రాజెక్టు మూలకంగా పాగయ్యే భూమికన్న, కృష్ణా పెన్నార్లుపల్ల యెత్తుకట్ట పొసులయ్యే అవకాశే ముండుటచే దానికి కేంద్ర ప్రభుత్వము సుముఖముగా నున్నదని తెలిపారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై ప్రశ్నింపగా తాము ఎప్పుడున్నూ ఆ ప్రాజెక్టుకు వ్యతిరేకులము గాము, యేమని కైనను రాష్ట్రప్రభుత్వము సుముఖముగా నే యుండువని కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులపై నిర్మాణ మాధారపడి యుండునని సమాధానమిచ్చారు.

ఆంధ్రరాష్ట్రం విషయమై శ్రీ కళా వెంకటరావుగారిని ప్రశ్నింపగా విభజన సంఘ శిఫారసులు/ ప్రకారం రాష్ట్రం త్వరలోనే యేర్పడ గలదని, అది వనుక నే మనమంగీకరించి వుంటే యీపాటికి రాష్ట్రమే వచ్చియుండెడిదని మనలోని అనైక్యతే మన సన్నిని విధములా పాడుచేయగలదని తెలిపారు. టంగుటూరి ప్రకాశంగారి ఆరోగ్యము యింకనూ సరిగా లేదని, మరల నిన్న తాము బాపులపాడే టప్పుడుయాడగా జ్వరము వచ్చినదనిన్నీ, అయికమత్యమును గూర్చి తిమ ప్రయత్నము సాగుతున్నదని వెంకట్రావు గారు తెలియజేశారు. కాంగ్రెసుఅధ్యక్షుల యొన్నికల జాబితాను గూర్చి ప్రశ్నింపగా, ఆ విషయం తమకేమీ తెలియదని అంతా ఆంధ్ర పార్లమెంటరీబోర్డు వారిదేనని అన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

శ్రీ ప్రకాశ కమిటీ పరిశీలనానంతరం కేంద్రఎన్నికలసంఘవిచారణ

ప్రదేశ్ సంఘాలకు కాంగ్రెస్ అధ్యక్షునిసూచనలు

న్యూఢిల్లీ, అక్టోబరు 8: దేశంలో కల కాంగ్రెసు రాష్ట్రాల్లో 10 రాష్ట్రాలు పంపిన ఎన్నికల అభ్యర్థుల జాబితాలు ఏ. ఐ. సి. సి. కార్యాలయానికి చేరాయి. పంజాబు, వెస్టు ఇండియా కొన్ని రాష్ట్రాలలో ఈ జాబితాలు ఇంకా పూర్తికాలేదు. భారత్, ఆంధ్ర కాంగ్రెస్‌ల జాబితాలు, పంపబడ్డాయి గాని, ఏ. ఐ. సి. సి. కార్యాలయానికి ఇంకా చేరలేదు.

ఈ జాబితాలతోపాటు, అభ్యర్థులను గూర్చి వివరాలను గూడా పంపుతారు. వీటివన్నింటిని శ్రీ ప్రకాశ్ అధ్యక్షుడుగా కాంగ్రెసు అధ్యక్షుడు ఏర్పాటుచేసిన పరిశీలన సంఘంవారు పరిశీలించి, కేంద్ర కాంగ్రెసు ఎన్నికలసంఘం ముందు వుంచుతారు వారు అభ్యర్థులను ఎవరిని ఎవరిని వుంచవలసిందీ తేల్చి ఖాయపరుస్తారు. అభ్యర్థుల రాష్ట్ర కాంగ్రెసులచేత సిఫార్సు చేయబడిన వారి ఫీర్యాదులు అప్పీళ్ళు, వీటిని గూడా ఏ. ఐ. సి. సి. కి అందజేస్తారు. పరిశీలక సంఘంవారి జాబితాలతో పాటు వీటినిగూడా విచారించి తమ సిఫార్సులతో ఎన్నికల సంఘంముందు వుంచుతారు.

కాంగ్రెస్ అధ్యక్షుని సర్క్యులరు

ఎన్నికలకు కాంగ్రెస్‌వారు పెట్టే అభ్యర్థులు ఎట్టివారై వుండవలసిందీ, ఏనూత్రాలను అనుసరించి ఈ అభ్యర్థులను నిర్ణయించవలసిందీ వివరిస్తూ, కాంగ్రెసు అధ్యక్షుడు మళ్ళీ నేడొక ప్రకటన చేసారు.

కాంగ్రెసు సంఘాలు, అభ్యర్థులను ఎందడంలో కొన్ని సూత్రాలను అనుసరించవలసి వున్నదని, ఆ సూత్రాలు ఏవనగా (1) పచ్చీలుకు, (2) కాంగ్రెసు సిద్ధాంతాలయందు, కాంగ్రెస్ లక్ష్యాలయందు విశ్వాసము (3) కాంగ్రెస్ సఫల కార్యక్రమాలలో పాలుగొనుట, (4) అర్హత, (4) అల్పసంఖ్యాకులకు, స్త్రీలకు ప్రాతినిధ్యం అని ఆయన ఈ ప్రకటనలో వివరించారు.

ఈ అన్నింటికంటేగూడా ప్రస్తుతం దృష్టిలో వుంచుకోవలసిన ముఖ్యమైన సూత్రాలు రెండు: యీ అభ్యర్థులు అంతా మతైకదృష్టి లేనివాళ్లుగా వుండాలి. మతైక దృష్టి ఇప్పటికి చేదంటే పరిణామం. పూర్వంగూడా లేదన్న ఋజువు వుండాలి (2) భూమి సంస్కరణలు, ఏ విషయంలోను, పరిశ్రమలు విషయంలోను, కాంగ్రెసు విధానాలను అనుసరించేవాళ్లుగా వుండాలి. ముఖ్యంగా భూమి సంస్కరణల పట్ల వ్యతిరేకంగా వుండేవాళ్ళను, పెట్టుబడిదార్లకు మద్దతుగా వుండేవాళ్లను అసలే నిలబెట్టకూడదు.

ఇట్టి సూత్రాలను పాటిస్తే ఎన్నికల్లో కొన్ని స్థానాలు కాంగ్రెసుకు దక్కకుండాపోతే పోవచ్చును. అట్లా పోతాయన్న భయం ఈ సూత్రాలను పాలించే విషయంలో అడ్డురాకూడదు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

కాంగ్రెసుతరఫున ఎన్నికల ప్రచారాన్ని పండిత నెహ్రూ బొంబాయిలో ప్రారంభిస్తారు. బొంబాయి కాంగ్రెసు సంఘంవారు నెహ్రూను ఇందుకుగాను ఆహ్వానించినట్లు శ్రీ ఎస్. కే. పాటిల్ నేడు విలేకరి చేసారు. ఆ తర్వాత నెహ్రూ ఇతర రాష్ట్రాలలో పర్యటన ప్రారంభిస్తారు. అందు మీద ఒక కార్యక్రమం గూడా తయారవుతున్నది.

బొంబాయినుంచిపార్లమెంటుకు అభ్యర్థులు

బొంబాయి నుంచి పార్లమెంటుకు నిలుపుతున్న అభ్యర్థులను రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు నేడు ప్రకటించారు. బొంబాయిలో పార్లమెంటు నియోజకవర్గాలు, మూడువున్నాయి. శ్రీ ఎస్. కే. పాటిల్, డా॥ వి. వి. గాంధీ, శ్రీమతి జయశ్రీ రాయ్‌జీలు ఈ స్థానాలకు అభ్యర్థులుగా కాంగ్రెస్ వారు ఎంచారు. పోలిస్టుల తరఫున శ్రీ పురుషోత్తం త్రికందాస్, శ్రీఅశోక్ మెహతా, శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయ నిలబడినలరని తెలుస్తున్నది. బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ బి. జి. ఖేర్, ఆర్థికమంత్రి టి. ఎల్. వెహతా, ఆరోగ్యమంత్రి డా॥ గిల్డర్‌లు ఎన్నికలకు నిలబడటం లేదు. శ్రీమతి లీలావతీ మున్షీ రాష్ట్ర శాసనసభకు దరఖాస్తు పెట్టుకొన్నది గాని, కాంగ్రెసు సంఘంవారు దరఖాస్తును త్రోసివేశారు. పార్లమెంటు ఎన్నికకు నిలుపుతామని శ్రీపాటిల్ అంటున్నారు.

రాష్ట్ర శాసనసభకు బొంబాయి కాంగ్రెసు అభ్యర్థుల జాబితా గూడా ప్రకటింపబడింది. వీరిలో 3 స్త్రీలు, 4 ముస్లీంలు, ఒక పార్సీ, ఒక క్రైస్తవుడు గూడా వున్నారు.

ఉత్కళ కాంగ్రెసు అభ్యర్థులు

ఉత్కళ కాంగ్రెసు కమిటీ వారు ఎన్నికలలో కాంగ్రెసు తరఫున అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఇవ్వాళ ఈజాబితాలో కొన్ని మార్పులు గూడా జరిగాయి.

పంజాబులో కాంగ్రెసు టిక్కెట్లకు దరఖాస్తులు

పంజాబులో శాసనసభకు 126 స్థానాలున్నూ, పార్లమెంటుకు 18 స్థానాలున్నూ వున్నాయి. పీ. టీ. ఐ గాను 700 మంది దరఖాస్తులు పెట్టారు. ఇందులో 150 మంది భార్గవావర్గంవారు వున్నట్లు తెలుస్తున్నది. డా॥ భార్గవా ఎన్నికలలో పోటీచేయక పోతచ్చునని ఆయన పన్నిహీరులు అంటున్నారు. సర్దార్ బలదేవసింగ్ పార్లమెంటుకు రెండు నియోజకవర్గాలకు, అసెంబ్లి నియోజకవర్గం ఒకదానికి దరఖాస్తులు పెట్టుకొన్నట్లు తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ జాబితా

ఈనెల 14, 15 తేదీలలో ఉత

RAJA LAKHAMAGOUDA LAW COLLEGE, BELGAUM

THE COLLEGE REOPENS on the 22nd October 1951 The College is affiliated to the Karnatak University Students who have passed Inter Arts, Science or Commerce examination of a recognised University are admitted to the 1st LL. B. class The course extends over two years.

Applications to the College and Hostels are received in the office during the office hours from Monday the 9th inst. Hostel accommodation for about 110 students is available.
45/Thalakvadi. V R. BHAT,
5th Oct. 1951. Principal.

దక్షిణ రైల్వే

సినిమటోగ్రాఫ్ ఫిలిములు, ఇతర సామానులు లగేజీగా తీసుకోనబడవు

సినిమటోగ్రాఫ్ ఫిలిములు

త్వరగా నిప్పంటుకొనే స్వభావము కలవి గాన అవి ప్యాసెంజరు పెట్టెల లోను, ప్యాసెంజరు బండ్ల బ్రేక్ వాసుల లోను లగేజీగా రవాణా చేయుట ప్రమాదకరము. తన్మందర్భమున ప్రజలు ఇండియన్ రైల్వేస్ కాన్పరెన్సు అసోసియేషన్ కోచింగ్ టారిఫ్ నం. 15 రులోని 119-వ రూలు మాచుకొనవలసినదిగా కోరడమైనది. పదరు రూలులో దిసువ వస్తువులు లగేజీగా తీసుకొనబడవని స్పష్టీకరింపబడినవి.

(1) గాలి తొలగని పెట్టెలలో భద్రముగా ప్యాకింగు చేయబడి ఓడల్లో రిస్కుమీద పంపబడ అడవి జంతువుల చర్మములు తప్ప, పచ్చితోళ్లు, చర్మముల వలన దుర్వాసన కలిగించు సామానులు.

(2) ప్రేలుడు పదార్థములు, అపాయకరమైన, త్వరగా నిప్పంటుకొనే సామానులు.

(3) ఏ వివరణము కలిగినటువంటి వైద్య మందులు సామానులు. అవి పొట్లాల్లోనూ అంగీకరింపబడినవో, కొలతలను బట్టి చార్జీ చేయబడును.

(4) నూనె, గ్రీసు, నెయ్యి, పెయింటు వగైరా, ప్యాకేజీలలో రవాణా చేసినవో, ఇతర సామానులతో కొట్టుకొనినగాని, కదిలి గాని, కారి గాని ఇతర వస్తువులను చెరచునవి.

హైద్రాబాదులో 2 పరిశోధన శాలలు

హైదరాబాదు, అక్టోబరు 8: హైదరాబాదులో రెండు పరిశోధనశాలలు బహుశా త్వరలోనే నెలకొనవచ్చాయి. ఒకటి తుంగభద్రానికీ, ఇంకొకటి మలేరియాకూనని ఇవాళ తెలియవచ్చింది. మొదటి దానిని డబ్ల్యు. హెచ్. ఓ. వారూ, రెండవ దానిని సంస్థాన ప్రభుత్వంవారూ నిర్వహించి నడుపుతారట.

భారత వైద్య పరిశోధన సమితివారి సిఫార్సు మేరకు ప్రస్తుతం కూనూరులో (నీలగిరి) ఉంటున్న ఆహార పోషణ పరిశోధన ప్రయోగశాలను హైదరాబాదుకు మార్చే విషయం భారత ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. కూనూరుకన్నా హైదరాబాదే కేంద్రస్థలంలో ఉందని సమితివారు అభిప్రాయపడినారు. ఆ ప్రయోగశాలే గనక హైదరాబాదుకు నిజంగా మారేటట్లయితే ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సమీపంగా దానిని నెలకొల్పుతారు.

కర్నూలు ఫిర్కా కుటీర పరిశ్రమల ఫెడరేషన్

కర్నూలు, అక్టోబరు 4. ఈ ఫిర్కా కుటీరపరిశ్రమల ఫెడరేషనుకు జిల్లా కలెక్టరు పి. వి. మాధవరావుగారు ప్రారంభోత్సవం జరుపుతూ గ్రామస్థులు తమకు కావలసిన వస్తువులు తామే తయారుచేసుకొని, గ్రామమును స్వయం పోషకం చేసుకోనవలెనని పలహారియిచ్చారు. ఇప్పుడు గ్రామములలోని ప్రజలు యించుమించు ప్రతి వస్తువుకు పట్టణాలపై ఆధారపడి ఉండటం మూలంగా గ్రామాలలో నిరుద్యోగము ప్రబలి, చిన్న పరిశ్రమలు లేచి పోవుట సంభవించుచున్నదని ప్రభుత్వము యిప్పుడు తలపెట్టినప్రణాళికవల్ల గ్రామములు స్వయంపోషకం కావలె అవకాశమున్నదని కలెక్టరుగారు అన్నారు. సహకారసంఘాల డిప్యూటీ రిజస్ట్రారు శ్రీ ఎల్. శామ్యూల్ గారు మాట్లాడుతూ ప్రతిగ్రామమునకు వృత్తికి సంబంధించిన పరికరములకొనుటకు ఉచితముగా 500/-లకు వృత్తికి కావలసిన వస్తువులను తయారుచేయుటకు అప్పును, యిచ్చుటను ప్రభుత్వము సిద్ధముగా ఉన్నదని చెప్పారు. ఫిర్కా వెల్ఫేర్ ఉద్యోగి బి. రామకృష్ణారెడ్డిగారుగూడా మాట్లాడిన అనంతరం ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. శంకరరెడ్డిగారి వందనాలతో సభ ముగిసింది. (స్వ. వి.)

అన్నిచర్మ వ్యాధులకు

జర్మెక్స్ చర్మ గ్రంథులకు హాని కలుగ వీయకయే తామరను పోగొట్టును. తామర

కర్పాణి డెర్మిటైటిస్ అనగా చర్మతామరము వలన లేచెడు కురుపులు, అనియెక్కువగా తెలియబడుచున్న కర్పాణికి జర్మెక్స్ వాడినచో వెంటనే గుణము కలుగును.

దుస్తులవలన వ్యాపించు తామరనే రొంటిగజ్జి హిందువులు రొంటిగజ్జి యనెదరు. జర్మెక్స్ దీనిని శీఘ్రముగా రూపుమాపును.

గాయములు ఎంత చిన్నగాయమైనను దీనిని పట్టి సందుటకై జర్మెక్స్ పట్టీలు వేయవలెను.

వేడివలన చర్మముపై లేచెడు రణములను జర్మెక్స్ త్వరగా మాన్పును. రణములు

నెత్తురుగడ్డలు శరీరముపైయేభాగమందైనను లేచెడు నెత్తురుగడ్డలకు అవి లేచిన భాగముపై వేడికాపులుకాచి జర్మెక్స్ పట్టీలు వేయవలెను.

చర్మముపై బాధను కలిగించుచూ, తరచుగా మొటిమలు ముఖమును అందవికారముగాచేయు చిన్న గుల్లలవంటి మొటిమలుప్రతిదినమునజర్మెక్స్‌రాచినచో అణగిపోవును.



జర్మెక్స్.

క్రిమిని చంపును గాయమును మాన్పును.

తయారు చేయువారు:
లిటిల్ ఓరియంటల్ డ్రగ్ అండ్ పార్మస్యూటికల్స్, మద్రాసు కొంపాయి ఢిల్లీ.

అధికాహారోత్పత్తి కార్యక్రమం

కడప తాలూకా రైతులకు కలెక్టర్ ఉద్బోధ

కడప, అక్టోబరు 5: అధికాహారోత్పత్తి ప్రణాళికను జయప్రదమొనర్చడంలో, ప్రభుత్వంతో సహకరించవలసిందిగా యీ జిల్లా కలెక్టరు పి. వి. పి. కొండమూర్తిగారు నిన్న యిచట తాలూకాఫీసులో జరిగిన తాలూకా రైతు సభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

జిల్లా వ్యవసాయాధికారి యం. జీవనరావుగారు, ప్రభుత్వం యేర్పాటు చేసిన వరి పంటల పోటీ గురించి చెబుతూ యిలా అన్నారు:

"వ్యవసాయదారులలో అధికంగా పంటపండించే ఉత్సాహాన్ని రేకెత్తించేందుకు, తద్వారా ఆహారధాన్యోత్పత్తిని అధికం చేసేందుకు, యీ పంటల పోటీని ప్రభుత్వం యేర్పాటు చేసింది"

కడప, కమలాపురం, రాజంపేట తాలూకాలలో గత పంటసంవత్సరం యేర్పాటు చేయబడిన పోటీలలో యీ దిసువవారు బహుమానార్హులుగా నిర్ణయింపబడినారు.

శ్రీయుతులు పి. పెదకొండారెడ్డి (కడప తాలూకా) బి. వీరారెడ్డి (కమలాపురం తా॥) కె. పి. ధర్మయ్య (రాజంపేట తా॥)

వీరిలో మొదటివారు ఎకరానికి 5,850, రెండవవారు 6650, మూడవవారు 6475 పౌనులబద్దు పండించారు. ఈ స్కీమును ప్రభుత్వం యీ యేడు గూడా ఫిర్కాస్థాయిలో అమలునందుంచదలచిందని, జిల్లావ్యవసాయాధికారిగారు చెప్పడించారు. ఈ స్కీము కేవలం అధికాహారోత్పత్తి పాధనకే యేర్పాటు చేయబడినది కాకపోయినా, పంటల విషయంలో పరిశోధన ఫలితాలేలా ఉంటాయో తెలుసుకో వీలుంటుందని యీ యేడు గూడా రైతులు యీ స్కీము ప్రయోజనాన్ని పొందగలరని ఆశిస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి అన్నారు.

యస్. రంగారెడ్డి (ఎం.ఎల్.సి.) గారు మాట్లాడుతూ ఊటకాల్వల నీటి క్రింద సాగుచేయబడిన పొలాల్లో పత్తి, పొటేలలో యింతపంట పండించగలగారని కర్నూలు-కడప కాలువ క్రింద భూములు వీడుపారి పారంతిగ్గిపోతున్నదని జిల్లా వ్యవసాయశాఖవారు యీ పంగిడి దర్యాప్తు చేయాలని ఆక్షేపించవలసిందిగా, రంగారెడ్డిగారు కలెక్టరుగారిని కోరారు.

జి. వీరభద్రరావుగారు మాట్లాడుతూ, తగినపాసు సౌకర్యాలు కల్పించనిదే, అధికాహారోత్పత్తిస్కీము, జయప్రదం కావేరదని అన్నారు. పాడుపడ్డ చెరువులన్నింటిని బాగుచేయించాలని, ఇరిగేషన్ ప్రాజెక్టులను వెంటనే నిర్మించాలని సూచించారు. రాయలసీమకు నష్టదాయకముగ కృష్ణా పెన్నార్ ప్రాజెక్టుకు ప్రాధాన్యమిస్తూ, గండికోట ప్రాజెక్టును తలపెట్టనందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. వ్యవసాయాభివృద్ధి విశేషంగా పశుసంపదపై ఆధారపడి ఉంటుందనీ, కాబట్టి పశుగణాభివృద్ధికి ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని సూచించారు.

కలెక్టరుగారు యీ విమర్శలకు సమాధానం చెబుతూ, ఆహారధాన్యాల అధికోత్పత్తికొరకు, ప్రభుత్వం రైతులకు చేయవలసిన సహాయమంతా చేస్తుందని చెప్పారు. రిజర్వు అడవులకు పచ్చిఆకు తెచ్చి ఎరువులు తయారుచేసుకొనే వీలు లేకుండా యిస్తున్న నిర్బంధాలను తొలగించాలన్న సూచనకు జవాబు చెబుతూ, యీ నిర్బంధాలు తొలగించినట్లయితే, ఆటవీసంపద క్షీణించిపోగల ప్రమాదం ఉన్నదని అన్నారు.

వీరభద్రరావుగారి విమర్శకు జవాబు చెబుతూ, కంచలమ్మగండి, మొదలగు అనేక ఇరిగేషన్ స్కీములు అమలు జరుపబడుతున్నదని, గుట్టలు కొండలు మొదలు వాటి పైనుండు వర్షపునీరు వృధాకాకుండా నిల్వచేసి ఉంచేందుకు చెరువులు మొదలైనవి మరమ్మతు చేయబడునని అన్నారు.

కడప తాలూకాలోకెల్ల ఎక్కువ పంట పండించిన పి. పెద్దకొండారెడ్డికి తాలూకా బహుమానంగా 50- లు వ్యవసాయ పరికరాల రూపేణ యివ్వబడింది. జీవనరావుగారి వందనాలతో సభ ముగిసింది. (స్వ. వి.)

కర్నూలులో మంచిబియ్యం సరఫరాకై కలెక్టరుకు విజ్ఞప్తి

కర్నూలు, అక్టోబరు 1: రేషన్ డిపోలలో యిప్పుడిస్తున్న ఎర్ర జొన్నలు, ఎర్రబియ్యంబదులు మంచి జొన్నలు, మంచిబియ్యం యిప్పించండని జిల్లాకలెక్టరును అర్థిస్తూ రేచనింగ సలహా సభ్యులు నిన్నను. ఒక విజ్ఞప్తిని అందచేశారు. రేషనింగ్ సలహా సంఘ సమావేశాల 'కోరం' సంఖ్య 10 నుండి 9 కి తగ్గించమనికూడా కోరారు. (స్వ. వి.)

కమలాపురంతాలూకా ప్రజల ఆకలి యాత్ర

కడప, అక్టోబరు 2: ఈ ప్రాంతాలలో ఏర్పడిన ఆహార క్లిష్టతకొరకుగా రాజపాళెం, ఆని మెల, బసిరెడ్డిపల్లి, మొదలైన 25 గ్రామాల ప్రజలు ఇటీవల కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన తహశీల్దారు గారివద్దకు ఆకలియాత్ర పట్టినట్లు కె. వెంకటరామరెడ్డిగారు తెలుపుతున్నారు. త్వరలో మరి 5,6 గ్రామాలలో కొన్ని వేలల డిపోలు ఏర్పాటు చేయమన్నారు. ఇదివరకు పంపిణీ అయిన బియ్యం కిలో 1 కి 1 రూపాయ చొప్పున అమ్మవలసి యుండగా, 2 రూపాయలకు అమ్మినట్లు తెలియవచ్చినదనీ, ఆ విధంగా అమ్మిన వారిపై చర్యలు తీసుకోవలసిందనీ, ఆ యాత్రలో పాల్గొన్నవారు కోరారు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ అధ్యక్షపదవి

ముక్కామల నాగభూషణం గారి రాజీనామా

విజయవాడ, అక్టోబరు 7: కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షపదవుల్లో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ అధ్యక్షపదవికి, ముక్కామల నాగభూషణం గారు రాజీనామా యిచ్చారు.

గత ఆగస్టునెలలో కలకత్తాలో జరిగిన అఖిలభారత కిసాన్ కౌన్సిల్ సమావేశం, తెలంగాణా రైతు పోరాటానికి, ఐక్య రైతు ఉద్యమానికి సంబంధించి ఆమోదించిన రెండు తీర్మానాలను యీ నెల 8 వ తేదీన విజయవాడ సమావేశంలో, ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులు వ్యతిరేకించటం మూలంగాను, ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ సూత్రాలకు వ్యతిరేకంగా ఎన్నికలు జరగాలని పట్టుపట్టడం మూలంగాను, తాము అధ్యక్షపదవికి రాజీనామా యివ్వవలసి వచ్చినదని నాగభూషణంగారు తెలుపుతున్నారు.

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యవర్గసభ

నెల్లూరు, సెప్టెంబరు 27: ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయుల ఫెడరేషన్ కార్యవర్గసభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు యీ 22, 23 లలో యిక్కడ చెన్నుపాటి లక్ష్మయ్యగారి అధ్యక్షతన సమావేశమైనారు. కార్యదర్శి శింగరాజు రామకృష్ణయ్యగారు నివేదికను సమర్పించారు. మదరాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోనైనా సెకండరీ స్కూలు వుపాధ్యాయులకు స్థానాన్ని ప్రత్యేకించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఒక తీర్మానం చేశారు. ఈ నియోజకవర్గంలో ఎలిమెంటరీ వుపాధ్యాయులకు ఓటు లేకుండా చేసినందుకు నిరసన తెలిపారు. ఈ పాఠశాలకు వుపాధ్యాయేతరులు కూడా నిలువ వచ్చునటంవల్ల కొందరి, వుపాధ్యాయులైన ఓటర్లంతా వుపాధ్యాయ అభ్యర్థులకే తమ ఓటు నిమ్మని కోరారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలు పోస్టు ద్వారా జరిపించవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత జీవనవ్యయాన్ని అనుసరించి వుపాధ్యాయులకు రు. 100/- కనీసవేతనం వుండాలనీ, అన్ని జిల్లాలలోనూ పిరికి రేషన్ కార్డులు యివ్వాలనీ, ట్రైనింగు స్కూలు విద్యార్థులకు రు. 50/- పుచికి వేతనం యివ్వాలనీ మరికొన్ని తీర్మానాలు చేశారు. సత్వర ఆంధ్రరాష్ట్రనిర్మాణ వాంఛను వెలిబుచ్చారు. (స్వ. వి.)

ఆహార ధాన్యాలపై కంట్రోలు తొలగింపు

మైసూరు ముఖ్యమంత్రి అభిప్రాయం

మైసూరు, అక్టోబరు 8: "ఆహారధాన్యాలపై కంట్రోళ్లను తొలగించాలని ప్రజల్లో చాలామంది అభిప్రాయపడుతున్న సంగతి" తమకు తెలుసనీ, అయితే పెద్ద పెద్ద నగరవాసులు ఇందుకు అనుకూలంగా ఉన్నారా అన్నది సందేహాస్పదమనీ, "ఇంతకూ మైసూరు ముఖ్యమంత్రి ప్రకటించారు. అసలు కంట్రోళ్ల తొలగింపు కేంద్రప్రభుత్వ విషయం కాబట్టి కేంద్రంతో సంప్రతించకుండా సంస్థాన ప్రభుత్వం యీ విషయమై ఏ చర్యా తీసుకోజాలదు" అని శ్రీ కె. సి. రెడ్డిగారు యివాళ కాసనసభలో తెలియజేశారు.

మరి తహశీల్దారుగారు అన్నారు.

రాజంపేట తాలూకాకు ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు

కడప, అక్టోబరు 8: రాజంపేట తాలూకాకు ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు యిప్పించమని ఆ తాలూకా సభ్యుడు యిటీవల జరిగిన ఆహార వుత్పత్తిసంఘ సమావేశంలో జిల్లా కలెక్టరు గారిని కోరారు. ఈజిల్లాలో మొత్తం 9 ట్రాక్టర్లు వున్నాయనీ, వరుసు చేసేందుకు వాటిలో ఐదింటికి మాత్రం బుల్‌డోజర్లు వున్నాయనీ స్టాటిస్టికల్ అధికారి గారు తెలిపారు. ఒక ట్రాక్టరు తువ్వపల్లి యిరిగేషన్ పనులలో వుపయోగపడుతున్నదనీ, ఈ ట్రాక్టర్ల వుపయోగంవల్ల 563 ఎకరాలు సాగులోకి వచ్చాయనీ, ఆవిధంగా సాగులోకి రాగల భూమి స్థిరీకరణ అంచనా 8,750 ఎకరాలనీ తెలియచేశారు. రాజంపేట తాలూకాకు ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు పంపేందుకు తమ కేమీ అభ్యంతరిలేదని జిల్లా వ్యవసాయశాఖాధికారి గారు అన్నారు. వర్కుపాపు కడపలో ఒక్కటే మాత్రమే వున్నకారణంగా కలెక్టరు కోరిన విధంగా తాలూకాకు ఒక ట్రాక్టరు, ఒక బుల్‌డోజరు వుంచితే అది చెడిపోయిన సందర్భాల్లో కడపకు పంపటం వ్యయప్రయాసలతో కూడి సాధ్యపడదని చెప్పారు. ఇద్దేవులు సభ్యుడు బి. రామరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మూడు నెలల పంటకు సరిపడ్డ తృణాల పరఫరాకు ఏర్పాట్లు చేయగలమని కూడా వ్యవసాయ శాఖాధికారిగారు చెప్పారు. 205 టన్నుల మేలు రకపు వరి విత్తనాలు, 81 టన్నుల మెట్టపైగుల విత్తనాలు పంపకం జరిగిందని స్టాటిస్టికల్ అసిస్టెంటుగారు తెలియచేశారు. (స్వ. వి.)

కర్నూలు కోటలోని సుబేదార్ పార్కు

వశంచేసుకొనే విషయంలో పురపాలక సభ్యుల చర్చలు

కర్నూలు, అక్టోబరు 1: పురపాలకసంఘసభ్యులు మొన్న వైస్ చైర్మన్ మహబూబ్ అలీఖాన్ గారి అధ్యక్షతన సమావేశమైనారు. కొన్ని తీర్మానాలు అయిన పిమ్మట వైస్ చైర్మన్ గారు సభనుండి వెళ్లిపోగా, వైస్ చైర్మన్ పోజరుకొనందువల్లా, సభకు మాజీ వైస్ చైర్మన్ జాటూరు రామయ్యశెట్టిగారు అధ్యక్షతవహించారు. కర్నూలుకోటలో వున్న సుబేదారుపార్కును మునిసిపాలిటీవశంచేసుకొనే విషయం చర్చించారు. ఆపార్కును 1915 నుంచి నిర్వహిస్తున్న పి. రామానుజులు నాయుడుగారు అందుకు అసమ్మతిని వెలిబుచ్చుతూ వ్రాసిన లేఖను, రామానుజులు నాయుడుగారి సోదరుడు పి. జయరాంనాయుడుగారు యీపార్కును మునిసిపాలిటీ తన అధీనం చేసుకోవాలంటూ వ్రాసిన లేఖను కౌన్సిల్‌లో చదివారు. ఈవిషయంలో విచారణలు జరిపి కౌన్సిల్‌కు నివేదించమని కోరుతూ ఒక వుపసంఘాన్ని నియమించారు. మలేరియా నివారణ కార్యక్రమంలో నియమితులైన కొందరు చిన్న వుద్యోగుల విద్యులు సరిగా జరుపటంలేదని కౌన్సిల్ దృష్టికి తేబడింది. ఇకపై ఆ వుద్యోగులచేత నిర్ణీతవిధులను సరచేర్చేటట్లు చేస్తామని ఆరోగ్యశాఖాధికారి హామీ యిచ్చినమీదట, ఆ అధికారి మలేరియా నివారణకు కోరిన కొన్ని సామానుల క్రయానికి కౌన్సిల్ వారు ఆమోదించారు. శ్రీసాయిబాబా ప్రతిష్ఠ సమయంలో యాత్రీకుల సౌకర్యార్థం 7 నుండి 11 వరకు మంచినీటిని వుచితంగా సరఫరాచేయ నిశ్చయించారు. (స్వ. వి.)

ధర్మవరం తాలూకాలో పంటల స్థితి

ధర్మవరం, అక్టోబరు 4: హస్తకార్తె ప్రారంభమైన తర్వాత ఈ తాలూకాలో పైరుతో పశ్చిమదిక్కుల గ్రామములలో కొంతవరకు మంచి వానలు పడినవిగాని ఎక్కువభాగములో వానలులేవు. ఈ ఊరిచెబువునకు పదిదివసములకు పరిలోవు నీరు మాత్రము వచ్చినది. కుంటిముద్ది బాగ సముద్రము చెబువులకుగూడ కొంత నీరు వచ్చినది. కాని తాలూకాలో మొత్తముపై వరిపైర్లు చాలభాగము దెబ్బతిన్నవి. వాన యింతే అనుచో వరిపంట పూర్తిగా దెబ్బతిన్నట్లే తలపవచ్చును. (స్వ. వి.)

గుత్తి పోలీసుస్టేషన్‌వద్ద బస్సు ప్రమాదం

గుత్తి, అక్టోబరు 6: ఇచట పోలీసు స్టేషన్ సమీపంగా కర్నూలు బస్సు ఒకటి జట్కాబండికి ఢీకొట్టుకొన్నది. బస్సులో ప్రయాణీకులకుగాని బండిలో ఉన్నవారికిగాని ప్రమాదమేమీ లేదుగాని జట్కా గుర్రమునకు కాళ్లు విరిగిపోయినవి. తివిభీ నిమిత్తం బస్సు ఆటకాయించి ఉంచారు. (స్వ. వి.)

మహబూబాబాదులో గాంధీ జయంతి

మానుకోట, అక్టోబర్ 3 తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు ఉదయంమహాత్మాగాంధీగారి ఫోటోలతో ఊరేగింపు హైస్కూలువద్దనుండిబయలుదేరి గ్రామ ముఖ్యవీధులనుండి తిరిగి మరల హైస్కూలు చేరింది. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. మధ్యాహ్నం రావుల రంగారెడ్డిగారు బీదలకు జొన్నలు పంచిపెట్టారు. సాయంత్రం డిప్యూటీ కలెక్టరు అధ్యక్షతన హైస్కూలు ఆవరణలో బహిరంగ సమావేశం జరిగింది. సభాధ్యక్షులు కాలువార్కు సర్టిఫికెట్లుపంచిపెట్టారు. స్థానిక కేంద్ర పాఠశాల, రామాన్ స్కూలు, జాతీయ పాఠశాల విద్యార్థులు దాదాపు 600 మంది కలిసి మహాత్ముని జయంతి జరిపారు. సాయంత్రం కె. గోపాల్ రావు బి. ఏ యల్. యల్. బి. గారి అధ్యక్షతన బహిరంగ సమావేశం జరుపబడింది. గాంధీగారి నిర్మాణకార్యక్రమం గురించి పలువురు ఉపాధ్యాయులు ఉపన్యసించారు. పట్టణాభ్యుదయ సంఘంవారు కూడా ఈసందర్భంలో తీగెల భుజంగరావుగారి అధ్యక్షతనున బహిరంగ సమావేశం గాంధీపార్కులో జరిపారు. పండిత్ రుద్రదేవుగారు ఉపన్యసించారు. గౌసుమొయిద్దీన్, బి. యన్ గుప్తా, వి. వర్షప్ప మొదలగు సభ్యులు కూడా ఉపన్యసించారు. మహిళా సంఘంవారున్ను మహిళాసంఘ భవనంలో శ్రీమతి నూకల రుక్మిణీదేవిగారి అధ్యక్షతనున సభ జరిపారు. శ్రీమతులు రామేశ్వరీదేవి, అనసూయాదేవి మొదలగువారు ఉపన్యసించారు.

నల్లగొండజిల్లా గౌడసంఘ స్థాపన

సూర్యాపేట, సెప్టెంబరు 30: స్థానిక గాంధీ పార్కులో నేటి ఉదయం ఆనిరెడ్డి వెంకటరెడ్డిగారి అధ్యక్షతన వల్లగొండజిల్లా గౌడజన మహాసభ జరిగింది. జిల్లా పరిషదు ప్రాంతాల నుండి, ఈ తాలూకా ప్రాంతాల నుండి వేల సంఖ్యలో, కలాలీలుహచ్చి పాల్గొన్నారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు వేములపల్లి భాస్కరరావుగారు "అబ్కారీ విభాగంలో చాలా అవకతవకలు జరుగుతున్నవి. ఇందులో ప్రభుత్వోద్యోగులు ప్రత్యక్షంగా, పరోక్షంగా లంచగొండులయ్యే అవకాశముంది. అల్లాంటి విషయాలు అలవాటై పోయినవి. ఇవే మీ రకస్వంగా నడవటంలేదు. ఇల్లాంటి పరిస్థితులుపోయి, మీకు న్యాయ బద్ధమైన పరిస్థితులు ఏర్పడాలంటే, ముందు మీ సైతికస్థితిని బాగుపర్చుకొని, మీరంతా పవిత్రంగా, మీకు కావలసిన వ్యవస్థను సృష్టించుటకు, కావాలను మార్పు గావించుటకు ప్రభుత్వాన్ని అర్థిస్తూ, సంఘ రూపేణ బలపడవలసి ఉంటుం"దంటూ మాట్లాడారు.

గద్వాలలో కట్టు గుడ్డలకు కటకట

గద్వాల, సెప్టెంబరు 27. కంట్రోలు గుడ్డల దుకాణదార్లు అసలే ధరలు అధికమైనా తిమగుడ్డలు అమ్మకం కాకుండా వుంటుండగా తాశీల్దారుగారు ప్రజలకు త్వరగా మంజూరు చెయకపోవడం మూలాన గుడ్డలలేక్కు మురుగుచున్నవని మొర పెట్టుకుంటున్నారు.

ఇటీవల వైశ్యసంఘంవారు శాలోయేటి పవరాత్రి మహోత్సవాలకు భుక్తిప్పక్కలకు దీపావళ్లపుములు కావలసి తాశీల్దారుగారిని అర్థించగా కాలాబజాలా మంజూరు చేశారు. బట్టలకని పెట్టుకున్న దరఖాస్తులు తాశీల్ కచేరీలో పుస్తకంలోబలకు పైగా అధివాసం చేస్తున్నవి. కొన్ని అప్పటికే జీవంకాక మురిగిపోవుచున్నవి. స్వ. వి.)

డోర్నకల్‌లో పంచాయితీ కమిటీ ఎన్నికలు

డోర్నకల్, అక్టోబరు 4 - ఈ 18వ యిక్కడ జరిగే పంచాయితీ కమిటీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేయగోరే దిసువ వ్యక్తులు మానాపోట డిప్యూటీ కలెక్టరు కార్యాలయానికి దరఖాస్తులు అందజేశారు.

గండి మల్లికార్జునరావు, గండి అనంతరామయ్య, మూరెపోయిన వీరయ్య, హిందం లక్ష్మీనారాయణ, గండి సత్యనారాయణ, పాపాలాల్ శర్మ, అల్లి రంగారెడ్డి, రావులపాటి శేషగిరిరావు, పి. కె. ముత్తుస్వామిగార్లు.

తల్లంపాడు హిందీ ప్రేమీ మండలి

ఖమ్మంమెట్టు, అక్టోబరు 4: నిన్న 3-వ తేదీ సాయంత్రం తల్లంపాడులోని గాంధీపార్కులో హిందీ అభిమానుల సమావేశం జరిగింది. ఖమ్మంతాలూకా తహసీల్ దారువరసింగరావుగారు అధ్యక్షతవహించారు. హైద్రాబాదు హిందీ ప్రచారసంఘ కార్యదర్శి వేమూరి ఆంజనేయ శర్మగారు హిందీ ప్రేమీ మండలుల కర్తవ్యాన్ని గురించి, హైద్రాబాదు సంస్థానంలో జరుగుతున్న హిందీ ప్రచార కార్యాన్ని గురించి విపులంగా మాట్లాడారు "స్టేటులో ఇదివరకు ఉర్దూకు ప్రాధాన్యం ఉండడంవలన ప్రాంతీయభాషలూ, రాజభాషయగు హిందీ అభివృద్ధికి రాలేదు. ఆ నాటి ప్రభుత్వంవారు అందుకు తోడ్పడలేదు. ప్రస్తుతప్రభుత్వంవారు ప్రాంతీయ భాషలకును, హిందీకిని తగు విధంగా తోడ్పడుతున్నారు. ప్రాంతీయభాషా ప్రచారం చేయడానికి ఆంధ్ర సారస్వతపరిషత్తు, మహారాష్ట్ర పరిషత్తులాంటివి అధికంగా కృషిచేస్తున్నవి. ప్రభుత్వంవారు ఇలాంటి సంస్థలకు ఎక్కువగా దోహదంచేస్తే గ్రామ గ్రామంలో ఆయా భాషలను ప్రచారంలోనికి తీసికొని రావడానికి ఎక్కువ వీలుకలుగుతుంది. ప్రజాహితసంస్థల సహాయంతో ప్రభుత్వంవారు అధికంగా సహకరించగలరనీ, హైద్రాబాదు హిందీ ప్రచార సంఘానికిగూడా అధికంగా తోడ్పడగలరనీ ఆశిస్తున్నా"నని కర్మగారు అనిరి.

దక్షిణభారత హిందీ ప్రచారసభవారి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు యోగ్యతా పత్రాలను తహసీల్దారుగారు పంచారు.

ప్రతాపరుద్ర ఆంధ్ర గ్రంథాలయం

వరంగల్, అక్టోబర్ 3: వరంగల్ కోటలోని ప్రతాపరుద్రాంధ్ర గ్రంథాలయ వార్షికసభను జిల్లా కలెక్టర్ రాజవాడేగారు ప్రారంభించారు. ఈ సందర్భంలో రాజలింగంగారి అధ్యక్షతనున జరిగిన సభలో ప్రసంగిస్తూ "గ్రామీణ జనం చదువరు లగుట కిట్టి గ్రంథాలయాలు అర్థంలేని ఉపయుక్తమైనవి" అని రాజవాడే గారన్నారు. రాజలింగం, హయగ్రీవాచారిగార్లు కూటాడిన సమ్మేళన సభ సమాప్తమైంది. తర్వాత ఎన్నికలు జరిగి, ఎ. బుచ్చయ్య, యస్. రామస్వామిగార్లు అధ్యక్షకార్యదర్శులుగా ఎన్నుకొనబడినారు.

వరంగల్లులో దొంగతనాలు: అరెస్టులు

వరంగల్లు, అక్టోబరు 2: గతరాత్రి శ్రీ ఆకేపల్లి కృష్ణమూర్తిగారింటిలో దొంగలుపడి దాదాపు రు 3000/-లు విలువచేసే పెండిబంగారు వస్తుసామగ్రి అపహరించారని తెలుస్తున్నది

మహమ్మద్ ఉమర్, మహ్మద్ ఇస్మాయిల్, మహబూబ్ అలీ అనువారు ఒకయింటిలో దొంగతనం చేస్తుండగా గతరాత్రి పోలీసు ఇన్‌స్పెక్టరు అప్పారావుగారిచే అరెస్టు చేయబడిరి.

బన్నూజాన్, లచ్చిగాడు, రాజరత్నం పాయిలు అనువారు పోలీసు ఇన్‌స్పెక్టర్ అప్పారావుగారిచే 109 వ సెక్షన్ మేరకు అరెస్టు గావించబడిరి.

హైదరాబాదులో బియ్యం లోటు

సరఫరాశాఖ కార్యదర్శి వివరణ

హైదరాబాదు, అక్టోబరు 8. సంస్థానంలో ఇప్పుడున్న బియ్యంనిల్వలు ఇంకొకవారానికి బాగా బాగిగా సరిపోతాయని పరఫరాలశాఖ కార్యదర్శి జహీర్ అహ్మద్ గారు ఇవాళ చెప్పారు. వాగన్లు లేని కారణంచేత మధ్యప్రదేశ్ ప్రభుత్వంవారు దయపెట్టిన 3 వేల టన్నుల బియ్యాన్ని వెంటనే తెప్పించుకోడానికి వీలుపడకుండా ఉన్నది. ఇక్కడి పరిస్థితి పూర్తి అయ్యేలోగానే దానికొలా గైనా తెప్పించుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

అహ్మద్ గారు ఈ మధ్యనే ఢిల్లీ వెళ్లి ఇక్కడి పరిస్థితిని ఆహారమంత్రి మున్షీగారికి వివరించారు. డిసెంబరు దాకా సరిపొయ్యేటంత బియ్యం ఇవ్వడానికి కేంద్రం వాగ్దానం చేసినట్లు అహ్మద్ గారు చెప్పారు.

ఎరువుగుంటలకు ప్రభుత్వ బంజర్ల మంజూరు

హైదరాబాదు, అక్టోబరు 4: గ్రామపారిపత్యం దృష్ట్యా ఎరువుల గుంటలు నివాసాలకు దూరంగా వుండటం శ్రేయస్కరమైన కారణాన ప్రభుత్వం తన పోరంబోకులను వీటి త్రవ్వకానికి రైతులకు యీయసంకల్పించింది.

కడపజిల్లాలో 13 గంజిపోసే కేంద్రాలు

కడప అక్టోబరు 3: దిసువ పేర్కొన్న 13 గ్రామాలలో బ

కావలెను

అనేక రకముల గొప్ప తరగతి వార్షిక్‌చేసిన క్యాలెండర్లను వర్తకులు సంపాదించుటకు ఏజంట్లు: కావలెను. దరఖాస్తుదారులు అర్హతి (లవారై యుండవలెను. కాంపిల్సుకు 8 పాకెట్టు అవసరము. National Calendar Mfg. Co., Howrah.

నోటీసు

మద్రాసు ప్రొవిన్షియల్ స్త్రీ యూజర్సు అసోసియేషన్ (1860 ఆక్టు XXI క్రింద నం 28 ఆఫ్ 1950 గా రిజిస్టరు చేయబడినది)

పై అసోసియేషన్ సభ్యుల రెండవ వార్షిక సర్వసభ్య సమావేశము 1951-వ సం॥ నవంబరు 2-వ తేది శుక్రవారము సాయంత్రము 4 గంటలకు మద్రాసు, పార్కు టౌన్, మెమోరియల్ హాలులో (జనరల్ ఆస్పత్రి రోడుకు) జరుగును. సభ్యులందరు తోడరు కావలసినదిగా కోరబడుచున్నారు.

సమావేశమున ఎజండాలో చేర్చ ఉద్దేశించిన విషయములు 1951 సం॥ అక్టోబరు 20-వ తేదికి మించకుండ ఆసిస్టెంటు కార్యదర్శికి పంపవలెను.

పి. ఎం. కాంబెల్,
5-10-51. ప్రెసిడెంటు,
పోస్టుబాక్సు నం. 1779, మద్రాసు 1.

టెండరు నోటీసు

తూమని పంచాయతీ బోర్డు
(తెనాలి తాలూకా)

స్పందుమాలముగా తెలియ జేయునదేమనగా, తూమని పంచాయతీ బోర్డుకు కావలసిన యీ దిగువ సామానుల సప్లయి చేయుటకు సీళ్లు వేయబడిన టెండర్లు సదరు పంచాయతీ బోర్డు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే 25—10—1951 సం॥ తేదీ సాయంత్రము 4 గంటలవరకు పంచాయతీ బోర్డు ఆఫీసులో తీసుకొనబడును. టెండర్లు తంపగోరువారు యీ దిగువ కవరచిన మొత్తములను టెండరు డిపాజిట్టుక్రింద ముందుగా పంచాయతీ బోర్డు ఆఫీసులో చెల్లించి అట్టి రశీదును టెండరు ఫారములో జతపరచవలెను. ఆయా సామానులకు టెండర్లు విడివిడిగా దాఖలు చేసుకొనవలెను. టెండర్లు 25-10-51-వ తేది సాయంత్రము 4½ గంటలకు టెండరుదార్లు గాని లేక వారి యేజంట్లు సమక్షములో గాని తెరువబడును. తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

వివరము	ధరావతు క్రింద చెల్లించవలసిన మొత్తము
(1) గోడ గడియారము	రు 20/-
(2) మురేరియల్ 'బి' ఆయిల్	రు 10/-
(3) కిరసనాయిలు	రు 20/-
(4) కొయ్య సామానులు (Furniture)	రు 25/-
(5) కక్కసు బండ్లు 2 (Night soil Carts)	రు 20/-
(6) కుప్ప బండ్లు 2 (Rubbish Carts)	రు 25/-
(7) గ్రాజేజ్ ఇనుపపెట్టె 1	రు 20/-
(8) కుప్ప తొట్లు 20 (Dust bins)	రు 25/-

ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
6-10-51. యూమని.

"బ్రాహ్మీ టేబ్లెట్సు"

పత్తి, మూగ, మద్దమాల, హీనస్వరం, మూర్ఛ, హిస్టీరియా, పెరి, నిద్రరేమ, వగైరా శరీరారోగ్యములకుగల, జ్ఞాపకశక్తి, బుద్ధిబలమునకునగును విద్యార్థి, వర్తక, ఉద్యోగులకు అమృతోపమానమైనది 80 టేబ్లెట్సు, బోన్సుబర్సుబాటిలు రు 5-0-0, లలితా మెడికల్ స్టోర్సు, రాజమండ్రి

మనసారదందిని

ఎరువు, తెలువు, పనిమి, చురుకుగల శిశువులకుసమవ్యాధులను అరికట్టును పీసా 2/4, అనుపానమునకు దండిని అత్తరు సీసా రు 1/- పోస్టేజి ప్రత్యేకం పి. కె. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద పరిశోధనము, పెరిదేవి. (నెల్లూరు జిల్లా)

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press. No. 7. Thambu Chetty St. Madras.

రేడియో

అక్టోబరు 12 శుక్రవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 సుప్రభాతం (వి) వరకు 7-30 సుప్రభాతం (వి) వరకు 8 ఆంగ్లమున వా॥

మ॥ 1 మద్రాసు (వి) వరకు 1-30 మద్రాసు (వి) వరకు 1 40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 విద్యావాణి (వి) క్రోహ. గొల్లపాలు, గృహప్రవేశం. గుణసుందరికథ, జీవితం, రైలామజ్నూ. అశోకార్. బాబర్. మీరాబాయార్.

సా॥ 5-30 తేంపల్లి మాటిక్యం నాదస్వరం 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (వి) ఎం. వేదమూర్తి, వైణికుడి మాట 6-30 గ్రామస్థుల కార్యక్రమం సంస్కృత సాహితి సాంఘిక జీవితము కాపుకంతం ప్రసంగం శ్రీ పుచుపోత్తం. జెనసాల విశేషాలు ప్రకటనలు తరణి వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం అభినవ ఉత్తర కుమారుడు నాటక రచన గోకుల 7-30 సంగీత శిక్షణ 7-45 ముఖారి, ప్రసంగం సుబ్రహ్మణ్య ఇబ్రహీం. భక్తిగీతాలు (వి) 8 కమలాంతి వ్యయలవరం హరికథ కాంపేటం పి రాజగోపాల భాగవతార్ 9 ఆంగ్లమున వా॥ 9.15 నాదమధ (వి) రాధ. జయలక్ష్మి 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 అరిరాంక్షిరకళ 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 ఎన్ రాజాంబాళ్ 1 మహిళా మండలి తమిళమున 1-30 గీతమంజరి (వి) 1-40 హిందీలో వా॥ 1-50 పిలిం సంగీతం (వి) 2-10 (వి) వరకు 4 (వి) వరకు 4-30 పాశ్చాత్య సంగీతం (వి)

సా॥ 5-30 ఎం. ఎస్. మోహనాంబాళ్ 6 ఆంగ్లమున 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 ఎస్ ఎస్. కృష్ణస్వామయ్యంగార్ 7 ఆర్. పొన్నమ్మాళ్ 7-30 కమిళ కుమార ప్రసంగం 7-40 ఇష్టాం భక్తిగీతాలు (వి) 7-45 అంగ్రమస్మేళనం 8 నాదమంజరి (వి) 8-15 పి పోన్నమ్మ భాగవతార్ 9 ఆంగ్లమున వా॥ 9-15 అంగ్రమున ప్రసంగం 9-30 (వి) వరకు 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7.15 ఉదయగానము (వి) కె వి కేశవ భాగవతార్ పి. వి. కృష్ణయ్యర్ 7-30 (వి) వరకు.

మ॥ 12 కార్నాటకం కార్యక్రమం 12-30 (వి) వరకు 1 గీతమాలిక (వి) పాపనాశం, పిళ్లాయి, విజయమహాదేవ్, రాజేశ్వరి కమలక్షి వార్ 1-30 ఆంగ్లమున వా॥ 1-40 పిలిం సంగీతం (వి) 1-50 తెలుగున వా॥ 3 వయోలిన్ విలయ విద్వాంసుడు 3-15 పెద్దార్ ఎం రామమూర్తి 4 వి. ఎస్. వేదగిరి వి. ఎస్ జానకిరామ్ వీణ వయోలిన్.

సా॥ 5-30 (వి) వరకు 6-20 ఎస్. శేషచేలువు (వి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం సంస్కృత సాహితి సాంఘిక జీవితము కాపుకంతం ప్రసంగం పెనుసాల విశేషాలు ప్రకటనలు తరణి వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం అభినవ ఉత్తర కుమారుడు నాటక రచన గోకుల 7-30 కన్నడ ప్రసంగం 7-45 (వి) వరకు 8 కమలమాల నాటక 9-30 శ్రీ శక్తి కోరిన పాటలు (వి) 10 రామనాథ్ కీర్తనగన 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో నేటి కార్యక్రమం కవిత 7-30 శాస్త్రీయ సంగీతం 7-50 కవాలి విషార్ అలిపాటి 8 ఆంగ్లమున వా॥ 8-15 శాస్త్రీయ సంగీతం 8-30 ఆర్కెస్ట్రా వాద్యము

మ॥ 12-30 కవాలి విషర్ అలిపాటి 1 వాద్య సంగీతం (వి) 1-10 గానమధ (వి) 1-20 వయోలిన్ (వి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతాలు (వి) 1-50 తెలుగున వా॥

సా॥ 5 30 సుహాసిన్ముమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 శాస్త్రీయ సంగీతం 6-45 గ్రామస్థుల రెండు గీతాలు (వి) విశేషాలు మార్కెట్ తరణి వాతావరణము 7 తెలుగున వా॥ 7.45 గ్రామస్థుల స్త్రీల కార్యక్రమం పూవకము పిల్లల పోషణకు సూచనలు రచన కె వేదాంతాచార్ 8-15 వా కవిత ప్రసంగం 8-30 ఉర్దూ ప్రసంగం 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 భర్తృహరి నాటక రచన పి. ఎస్ ఆర్. ఆంజనేయశాస్త్రి 10 గీతాలు (వి) 10-15 ముగింపు.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 10,

బంగారు-పెండి వేలిమధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-8 ఎత్తుదుబొమ్మ నేల్సుబాట్సులోనవరు 76 12.0 పెట్టాలంగారు తులం 108-12-0 మూవ బంగారు 106 8.0 పీమపెండి తులం 100-8 (రెడి) 189-0-0 పెండి తులం 1-8 1-15-0.

వేరుశనగ:- (531 పా 1-8 ఎత్తుకోపు గిడంగుడా పేమీస్ -పేల్సుబాట్సులో నవరు) కోరమాండల్ రు 192.
కదిరి రు. 185
వేరుశనగనూనె ఎత్తుపెల్లర్ టన్ 3% (500 పా.) రు 370
అక్టోబరు రు. 371-372
నవంబరు రు. 374
కొబ్బరి నూనె (37½ పౌనుల గల డబ్బా)
ఒకటి- ఎ బ్రాండ్
క్వెలాన్ రు. 40.8.9
యన్. బ్రాండ్ 40 8-9

ఆముదం

500 పౌనుల గల డబ్బాలు ఒకటికి
"తిరువత్తూర్" రు. పాటలేదు
వరపారావుపేట రు. 420-0-0

పంచదార

పుగలూర్ రు. 102-14-5
హోస్పేట రు. 103-4-8

సరిహద్దు రాష్ట్రంలో లీగ్ వ్యవహారాలు

సుహుర్వర్దీపై పెషావర్ కమీషనర్ నిషేధాజ్ఞ

లాహోరు, అక్టోబరు 8. ఆరునెలల వరకు పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రంలోనికి ప్రవేశించకూడదని పెషావరు కమిషనరు జిన్నా అవామీ ముస్లిమ్ లీగు అధ్యక్షుడగు సుహ్రవర్దీగారికి నోటీసు జారీచేశాడు. సరిహద్దురాష్ట్ర జిన్నా అవామీలీగ్ శాఖలో పాల్గొనడానికి సుహుర్వర్దీ నాషేరా వెళ్లుతూవుండగా కాంటెల్ పూరులో పోలీసు సూపరింటెండెంటు సుహుర్వర్దీపై ఈ నోటీసు జారీచేశాడు.

14 రోజులవరకు పెషావరు మునిసిపల్, కంటోన్మెంటు కార్యాలయాలు, ఈదగాలు జరుగరాదని పెషావరు జిల్లామేజిస్ట్రేటు 144 సెక్షను క్రింద ఉత్తరువు జారీచేశాడు.

లీగునుండి బహిష్కరణలు

సరిహద్దు రాష్ట్ర ముస్లిమ్ లీగులో ప్రతిపక్ష వాయువుడైన ఖాన్ మహమ్మద్ ఇబ్రహీం ఖానును అతని అనుచరులైన ఇంకా 5 గురిని నిన్న ఆ సంస్థనుండి బహిష్కరించారు. ముస్లిమ్ లీగు దరఖాస్తు ఫారాలను వీరు సరిగా పంపలేదనే అరోపణపైనా ముస్లిమ్ లీగును విచ్ఛిన్నంచేయ ప్రయత్నించారనే అరోపణపైనా వీరిపై ముస్లిమ్ లీగు కార్యవర్గం వారు ఈ చర్య తీసుకున్నారు.

క్రీడా రంగం

పశ్చిమ ఇండియాజట్టుతో ఎం. సి. సి. క్రికెటు ఆట

అహమ్మదాబాద్, అక్టోబరు 10: ఎం. సి. సి. జట్టుకు పశ్చిమ ఇండియా జట్టుకు మూడురోజుల క్రికెటుఆట నిన్న ఇక్కడ ప్రారంభమైనది. పశ్చిమ ఇండియాజట్టు ముందు బాటింగుచేయుట మారంభించి పాయంకాలం టీ విరామసమయానికి అందరూ అవుటయి మొత్తం 164 పరుగులు చేశారు. అనంతరం ఎం. సి. సి. బాటింగుచేయుట మారంభించి సాయంకాలం ఆట నిలిపేసమయానికి 2 వికెట్లు నష్టమునకు 68 పరుగులు చేశారు. నేటి మధ్యాహ్నం 'లంచ్' సమయానికి 8 వికెట్లకు 17 పరుగులు చేశారు.

కోయంబత్తూరులో క్రికెటు ఆట

కోయంబత్తూరు, అక్టోబరు 9. మద్రాసునగరం జట్టుకు, శాస్త్రీయులోని తదితర ప్రాంతాల జట్టుకు ఇక్కడ జరుగుతున్న క్రికెటు ఆటయందు రెండవజట్టు మొదటి ఇన్నింగ్సులో 378 పరుగులు చేసింది. అనంతరం మద్రాసుజట్టు బాటింగు చేయుట మారంభించి నేటి సాయంకాలం ఆటనిలిపివేసే సమయానికి ఒక్క వికెట్టు నష్టపోకుండా 80 పరుగులు చేశారు.

విశాఖపట్నంలో అథిలెటిక్ ఆటలపోటీలు

విశాఖపట్నం, అక్టోబరు 7: ఈ జిల్లా అథిలెటిక్ ఆటలపోటీలు నిన్న పోలీసు పెరేడుస్థలంలో జిల్లాకలెక్టరు వి. కె. రావుగారి అధ్యక్షతను జరిగినవి. జిల్లాపోలీసు సూపర్నెంటు వి. కళ్యాణరావుగారి భార్య బహుమతులు పంచిపెట్టారు. ఆటలపోటీలను నిర్వహించుటకు అనేకమంది వచ్చారు. న్యాయమూర్తి వి. రాజగోపాల్, కె. వి. ఎర్. వర సింహం మున్నగు ప్రముఖులు కూడ అక్కడికి వచ్చారు. పోలీసు సూపర్నెంటు కె. ఎస్. వెంకట్రామన్‌గారి పందనములతో కార్యక్రమం ముగిసింది. అనకాపల్లి తాలూకా పోలీసువారు డ్రిల్లులో ఛాంపియన్‌షిప్ షీల్డును, అన్నింటిలో మరి ప్రతిభ కనబరచినందుకు ఛాంపియన్‌షిప్ షీల్డును పొందారు. రిజర్వులో డ్రిల్లు షీల్డును వాల్టన ప్లాటూను పొందింది. ఛాంపియన్‌షిప్ షీల్డును రెండవ ప్లాటూను పొందింది. ఈ పోటీలను నిర్వహించుటకు ఎ. ఎస్, వెంకట్రామన్‌గారు చేయించిన ఏర్పాట్లు ప్రశంసాపాత్రంగా ఉన్నవి. (స్వ. వి.)

దురాండ్ ఫుట్‌బాల్

న్యూఢిల్లీ, అక్టోబరు 9: దురాండ్ ఫుట్‌బాల్ టోర్నమెంటు నందు నేడు మైసూరు స్టేటు పోలీసుజట్టు ఇండియన్ నేవీ జట్టును 8-1 గోలులతో ఓడించారు. పోరోక ఆటయందు న్యూఢిల్లీ హోరోస్ జట్టు, పంజాబ్ ఫుట్‌బాల్ సంఘంజట్టును 2-0 గోలులతో ఓడించారు.

శ్రీ రంగాగారు

చెన్నపట్నం, అక్టోబరు 10: అఖిల భారత కృషికార్ లోక్‌పార్టీ వాయువుడు ఆచార్యరంగాగారు నేడుదయం ఇక్కడికి వచ్చారు. ఇవాళ, రేపు ఇక్కడఉంటారు. నేడు ప్రకాశం పంతులుగారిని సర్కిలింగ్ హాలులో మాచారు.

అగ్నిప్రమాదంలో 18 మంది మరణము

కలకత్తా, అక్టోబరు 9: దక్షిణ కలకత్తాయందలి కోలూలూ విధిలో ఒక మూడంతస్తులమేడ నిప్పంటుకొనడంవల్ల 18 మంది మరణించారు. 7 మరు గాయపడ్డారు.

ఈ భవనంలో క్రింది అంతస్తులో పెట్రోలు నిలవచేశారు. ఈ పెట్రోలు నిప్పంటుకొన్నది.

చెన్నపురి ఆంధ్ర మహాసభ

దసరా ఉత్సవాలు

మద్రాసు, అక్టోబరు 10. చెన్నపురి ఆంధ్రమహాసభ దసరా ఉత్సవాలు విక్టోరియా పబ్లిక్ హాలులో సభ్యులచే నాల్గురోజులు ఉత్సాహోత్సవాలతో జరుపబడి నిన్నటితో సమాప్తి చెందినవి. ఈ ఏడాది ఉత్సవాల్లో చెప్పదగిన విశేషం చెన్నపురి ఆంధ్ర మహాసభాధ్యక్షులు, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన పాకాల వెంకట రాజమన్నార్‌గారు రచించిన 'మనోరమ' 'వాసుబాము' అనే రెండు నాటికలు ప్రదర్శింప బడటమూ, అవి జయప్రదం కావాలని వారు అందు ప్రత్యేక శ్రద్ధవహించడమూ. 'మనోరమ' నాటకం బాగా రక్తికట్టింది. మనోరమ అనే అనాథ బాలిక వేణుగోపాల స్వామి ఆలయంలో దేవదాసిగా జీవితాన్ని గడుపుతూ ఉంటుంది. దేవదాసి వృత్తి రోసి రామ్మూర్తి అనే అతన్ని వివాహం చేసుకుంటుంది. రామ్మూర్తిని సంఘం బహిష్కరిస్తుంది. రంగాచార్లు అనే పూజారికి మనోరమ సహాయపడాలని పుణ్యానికిపోతే పాప మెదురౌతుంది. ఆమెతో అతనికి సంబంధం కడతారు. రామ్మూర్తికి మనోరమపై కొన్ని యాదృచ్ఛిక సంఘటనలవల్ల అనుమానంకలిగి బయటకుపంపి వేస్తాడు. మనోరమ ఆలయంలోకి పోగా ఆమె మంగళసూత్రాల లోని బంగారంతోపాటు రంగాచార్లు ఆమెను బాధిందగా ఆమె ఇత్తడిపాత్రితో అతని చెత్తిన కొడుతుంది. రంగాచార్లు మృతిచెప్పి పడిపోతాడు. మనోరమ ఇల్లుదాటిపోవడం తోనే ఆమెను వెదుకొంటూ రామ్మూర్తి సుబ్బోప్రకటించి కాటుమదాక్కుని ఇదంతా చూస్తాడు. అప్పుడు రంగాచార్లు వేసిన శకలువిని వచ్చినపోలీసులు అక్కడ ఉన్న రామ్మూర్తిని, మనోరమను అరెస్టుచేసి శేషు పెట్టగా మనోరమ చెప్పిన వివరమైనగాథను, నిజపరిస్థితిని గమనించి ఆ దంపతులను నిర్దోషులుగా కోర్టువారు విడచివెయ్యడం, జారిద్దరు యథాప్రకారంగా సుఖజీవనము గడపటమూకథ.

రంగాచార్లుగా నటించిన వి. వెంకటశేషయ్య, మనోరముగా నటించిన కమలాదేవి ప్రశంసనీయంగా నటించారని మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు అధ్యక్షులు ఆర్. వి. రామకృష్ణం రాజాగారు ప్రశంసించారు. గ్రంథకర్త గారి రచన ప్రత్యేకం ప్రశంసించారు రామ్మూర్తిగా లక్ష్మణరావు, శోభనాద్రిరావుగా సి. వి. వి. రమణరావు, సుబ్బారావుగా ఎం. అప్పారావు, భక్తునిగా వీరభద్రయ్య, రామదాసుగా మణి, వీరయ్య, దేవదాసం, పోలీసు టి. ఎ. నూరి, ఎం. ఎస్. జయరామరెడ్డి, 'రియలిస్ట్' సీతారామయ్య, 'ఇందిర' రమాదేవి నటించారు. మిగతా నటులు యథాశక్తి నటించారు. గ్రంథకర్త అయిన రాజమన్నారుగారిని రామకృష్ణం రాజాగారు పుష్పమాల సమర్పించి సన్మానించారు.

మంగళవారం ప్రదర్శింప బడిన 'నాగసుబాము' నాటిక ఎందువల్లనో రక్తికట్టలేదు. అజంతానుభాల్లో నాగసుందరుడు శేషల్పినిచక్రవర్తి అనే ఆంధ్రరాకుమారి వలచి వివాహం చేసుకోవడం, అతడు నిరాకరించడం, ఆమె పెళ్ళి పోతూ ఉండగా ఒక త్రాచు అతన్ని కరవడం, ఆమె పర్లతో అవిపెన్ని లాగివెయ్యడం, ఆమె మరణించడం యి చ్చిన ఔషధ ప్రక్రియతో బ్రతకడం నాటికలోని ఇతివృత్తం. ఇది ఏకాంకిక అయినా కాల్గయిదు అంకాలుగా ప్రదర్శించి నందువల్ల రంజాపోయింది. 'నాగసుందరుడు'గా జి. వీరరాజు 'జయశ్రీ' రావుమారిగా కమలాదేవి భిక్షుకుడుగా ఎం. అప్పారావు, ఆనందహార్తుడుగా టి. ఎ. నూరి నటించారు. కమలాదేవి ఉదాత్తంగా నటిస్తే నాటకం ఇంకా కొంత రక్తికట్టేది.

తర్వాత కొడవగంటి వెంకటసుబ్బయ్యగారు రచించిన 'మాయపెళ్లి' అనే నాటికలో 'హనుమాన్ దాసు'గా గాజేపల్లి శంకరం, గోపీచంద్‌గా ఎం. అప్పారావు, 'చాబిల్దార్'గా ఎన్. హెచ్. వరంగయ్య, రామానందతీర్థగా కె. భోగన్నశాస్త్రి, 'తారాబాయి'గా దమయంతి, 'లక్ష్మీబాయి'గా రమాదేవి నటించారు. హనుమాన్ దాస్ అనే వృద్ధసేట్ తారాబాయి అనే చిన్నపిల్లను ఆరోపెండ్లికి విళ్ళయించుకోవడం, అతని సమాప్తా ఆ పిల్లను ప్రేమించడం, తుదకు వారే పిల్లను అసలు పిల్లఅని చెప్పి సేట్‌కు అంటగట్టి గోపీతాను వలచిన పిల్లనే పెళ్లి చేసుకోవడమూ ఇందలి వృత్తం.

సేట్‌గారి పాత్రధారి గాజేపల్లి శంకరం నటనలో చూపిన ప్రతిభ ప్రశంసనీయమైంది. గోపీచంద్‌గా నటించిన అప్పారావుగారివాచికం, నటనగూడా బాగున్నాయి వీరిలో పైకివచ్చేటంచి లక్షణాలు ఉన్నాయి. లక్ష్మీబాయిగా నటించిన రమాదేవి గూడా బాగానటించింది.

గిడుగు సీతాపతిగారు ఆంధ్ర దేశంలో రెండువేల నాటకాలు ఉన్నా 20 అయినా ప్రదర్శనీయం గాకపోవడం విచారకరమనీ, శ్రీ రాజమన్నారుగారు రచించిన నాటకాలు బాగా ప్రదర్శింప బడినవనీ, ఇటువంటి కొత్త రచనలు కర్తనే ఆంధ్ర నాటక రంగం బాగుపడుతుందనీ అన్నారు. 'మాయపెళ్లి' నటించిన వారిని గూడా ప్రశంసించారు.

నెల్లూరు దేవాలయం దోపిడీ

కాపలావాని హత్య

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, అక్టోబరు 9. దుర్గాష్టమి రోజు రాత్రి యిదట మూలస్థానేశ్వర దేవాలయంలో దొంగలుపడి అమ్మవారి నగలు కొండి వడ్డాణము మరికొన్ని చిన్నవస్తువులు దోచుకొని పోయారు. దొంగలు దేవాలయంలో ప్రవేశించే ముందు, అచట కాపలావున్న వానిని, రాతితో బాది చంపారు. దేవాలయంలో ప్రవేశించనిదాడట అమ్మవారి విగ్రహానికివున్న నగలే గాక అలంకారమంటపములో నంది వాహనంపై ఉన్న బంగారు తొడుగు వలుచుకొని పులిహోర ఆరగించి వెళ్లారట. అదృష్టవశాత్తు, దుర్గాష్టమి సాయంకాలం అమ్మవారికి అభిషేకాలన్నీ పెట్టి అలంకరించి ఉత్సవ సంతరం అవన్నీ తీసి భద్రపరచడంతో కొన్ని వందల రూపాయల ఖరీదు చేసే నగలు మాత్రమే పోయినవి. దొంగలు దేవాలయం ఆఫీసు గది తలుపులు పగులగొట్టారు. కాని అందులో ఏమీ పోలేదు.

పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

రేవాడగ్రామం శివాలయం దోపిడీ

గన్నవరం, అక్టోబరు 9: తూతాలూకాలోని పాడగ్రామంలో 7 తేదీ రాత్రి శివాలయంలో దొంగలు పడి, స్వామి వారి నాగాభరణము అమ్మవారి కిరీటము, మంగళసూత్రము తస్కరించారు. వీటి ఖరీదు సుమారు 700/- ఉండును.

ఇ. వి.

నెల్లూరు, అక్టోబర్ 9: ఇటీవల ట్రంకు రోడ్డు మీద 'ఢిల్లీ బాలామిత్రాయి' దుకాణమును కొందరు కాడీలు కొల్లగొట్టి మిఠాయి అంతా పడివేసి లో పారవేసి గల్లా పెట్టెను కొట్టేసి కొనిపోయారు.

అధ్యక్షులవారి విధిలో బంగారుపని చేయువారి దుకాణము పగులగొట్టి దుకాణంలోని సామాను దొంగిలించుకొని పోయారు. అదారివిధిలో గూడా ఆకతోట్ల చిల్లర దొంగతనాలు జరుగుచున్నవి.

1936ఒప్పందం రద్దు: నహాస్‌పాషా ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కలిగించింది. టుడాన్ విద్యాధికుల సంస్థ అయిన గ్రాడ్యుయేట్స్ కాంగ్రెస్ ఈజిప్టు విరసిస్తూ ఘనాకాపు సందేశం పంపినది. టుడాన్‌లోని సైల్‌లోయ విశ్వకళాపరిషత్ అధ్యక్షుడు ఇస్మాయిల్ ఎల్ అరూరీ ఈజిప్టు చర్యను చారిత్రాత్మక చర్యగా ప్రశంసిస్తూ ప్రకటించారు. ఈజిప్టు నిర్ణయం అన్ని పత్రికలలోనూ ప్రధానంగా ప్రకటించబడ్డది.

టుడాన్ ప్రభుత్వం త్వరలో ఒక ప్రకటన చేయగలదని తెలుస్తున్నది.

అమెరికా ఆశ్చర్యం

1936 ఒప్పందాన్ని రద్దుచేసుకుంటున్నట్లు ఈజిప్టు నిన్న చేసిన ప్రకటన వాషింగ్టన్ రాజకీయవర్గాల్లో ఆశ్చర్యం కలిగించింది. పర్షియానూనె పరిశ్రమలో బ్రిటిషు ఆధిపత్యాన్ని పర్షియా ధిక్కరిస్తున్న ఈసమయంలో ఈజిప్టు చర్య మరీ భారాకారంగా ఉన్నట్లు వారు భావిస్తున్నారు.

సూయజ్ ప్రాంతంలో బ్రిటిషు సైనికప్రాబల్యాన్ని కాపాడుకొనేందుకు బ్రిటన్ తీసుకునే చర్యలన్నిటినీ ఆస్ట్రేలియా సమర్థిస్తుందని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి కాసీ నేడు ఆస్ట్రేలియా పార్లమెంటులో ప్రకటించారు.

అరబ్ దేశాలన్నీ ఈజిప్టు జాతీయాకాంక్షలను పూర్తిగా సమర్థిస్తున్నవని అరబ్‌లీగ్ రాజకీయసంఘం నేటి రాత్రి ఈడ్డాటించింది.

బ్రిటిష్‌మంత్రి హెచ్చరిక

పర్షియాలోకి పెరాషూట్ సేనల్ని దించడం, సూయజ్ కాలవలోకి గన్‌బోట్లను పంపడం మొదలైన పొరపాటు పనులను బ్రిటన్‌చేస్తే ప్రపంచ ముస్లిం దేశాలన్నీ బ్రిటనుపై కత్తిగట్టగలవని బ్రిటిష్ పర్యాటకాభివృద్ధి మంత్రి జార్జి థామస్ నేడు హెచ్చరించారు. అలాంటి పనులేవైనా చేస్తే బ్రిటన్ దురాక్రమణ దాయగా అరోపించబడుతుందని ఆయన హెచ్చరించారు.

అంతర్జాతీయ చలనచిత్ర ప్రదర్శనోత్సవం

బొంబాయి, అక్టోబరు 9. అంతర్జాతీయ చలనచిత్ర ప్రదర్శనోత్సవం లోగడ నిర్ణయించ బడినట్లుగా డిసెంబరు 7 వ తారీఖు 1952 జనవరి 24 వ ఇక్కడ ప్రారంభమవుతుందని ప్రకటించబడింది. ఈ ప్రదర్శన బొంబాయిలో రెండువారాలు, ఆ తర్వాత మద్రాసు, ఢిల్లీ, కలకత్తాలలో ఒక్కొక్కవారం చొప్పున జరుగుతుంది. ఇందులో పాల్గొనబలవింది గా 48 దేశాలకు ఆహ్వానాలు పంపబడినవి.

శివ తేదీ పర్యులకు అల్పాహార విందు, ఆంధ్ర బాలానంద సంఘంవారి హాస్య వినోదనాటకాలు ప్రదర్శింప బడినవి. అరవ తేదీ బోటీలో సెగ్గిన పర్యుల పిల్లలకు ఆర్. వి. రామకృష్ణం రాజాగారు బహుమతులు పంచిపెట్టారు.

పర్షియా సంసిద్ధత

(1-వ పేజీ తరువాయి)

అంతేకాక, కంపెనీపరిహారంకింద, బ్రిటన్ తానుకొనే నూనె ఖరీదులో సగభాగం తిరిగిగా ఉంచుకోవచ్చు పనిహూడా పర్షియాప్రభుత్వం అప్రతిహతమవలో నూచించినది." అని మూడ్ వెస్టర్ గార్డియన్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

ఈ పత్రిక ప్రకటించిన వివరాలు నిజమేనని పర్షియన్ రాయబారి కార్యాలయోద్యోగి ఒకరు లండన్‌లో ధృవపరిచారు. బ్రిటిష్ప్రభుత్వం ఈ విషయమై పూర్తి వివరాలను ప్రకటిస్తుందని బ్రిటిషు విదేశాంగ కార్యాలయోద్యోగి ఒకరు నిన్న ప్రకటించారు.

హేగుకోర్టులో బ్రిటన్ వాదం

నూనెవివాదంమీద పరిష్కర్తృత్వ నిర్ణయానికి అంగీకరించ బలసినదిగా అంతర్జాతీయ న్యాయస్థానం నిర్దేశించాలని తాముచేసిన ప్రతిపాదనకు న్యాయసంబంధమయిన కారణాలను వివరిస్తూ బ్రిటన్ చేసిన వివరణ నిన్న హేగ్ కోర్టు రిజిస్ట్రారుకు అందజేయబడింది. 1933 ఒప్పందాన్ని అమలుపరించి ఈ కీర్యాదు చెయబడ్డదని బ్రిటన్ వాదించినది. వచ్చే జనవరిలో పలువురూ పర్షియా దీనికి జవాబివ్వవచ్చును.

మొసాదిక్‌పై ఒత్తిడి

యీ వారంలో భద్రతామండలి పర్షియా వివాదంపై చర్చజరిపేటప్పుడు తన సమస్యను చర్చించే అధికారం మండలికి లేదని వాదించడంతో ప్రధాని మొసాదిక్ దీన్ని ఒప్పించవచ్చునని అమెరికన్ రాజకీయవర్గాలు నేడిక్కడ అశిస్తున్నాయి. కాని మండలి చర్చించాలని పట్టుపడితే తాను ఆవాదాన్ని వేయకతప్పదని మొసాదిక్ ప్రకటించి ఉన్నాడు.

మొసాదిక్ దీన్ని కలుసుకున్న తరువాత, ఆయన మండలి చర్చలో పూర్తిగా పాల్గొనవచ్చునని ఆశతెలిపి ఎక్కువ అయినట్లు అమెరికన్ ప్రతినిధి ఎర్నెస్టు గ్రాస్ విలేఖరులతో అన్నారు.

ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించే నిమిత్తం ప్రభుత్వోద్యోగుల జీతాలనూ, పెన్షనుల్లను స్తంభింపజేస్తూ పర్షియా ప్రభుత్వం నేడు ఉత్తరువు చేసింది.

కొరంగి ప్రాజెక్టు

(1 వ పేజీ తరువాయి)

అన్నీ ఒక్కసారి అమలు జరపడం సాధ్యంకాని పని. కృష్ణా, పెన్నారు, పులిచింతల ప్రాజెక్టులలో ఏదిముందు; ఎక్కడిప్రజలకు ఏదిముందుగా అవసరమైవున్నది అనేది దృష్టిలో వుంచుకొంటే మంచిది. ఇది పరిస్థితిలో వున్నది. కృష్ణా- పెన్నారు ప్రాజెక్టు వల్ల ఆంధ్రలో 21 లక్షల ఎకరాలకు లాభమున్నది. తమిళదేశంలో 1 లక్ష ఎకరాలు మాత్రమే బాగుపడుతాయి. ఆంధ్ర దేశం లో రెండోపంటకు 15 లక్షల ఎకరాలలో పానుకు అవకాశం లభిస్తుంది. ప్రజాభీష్టం కొరకేర్పాటయిన కంటే మద్రాసు ప్రభుత్వానికి ముఖ్యమైన విషయం మరొకటి వుండదు. ఈ ప్రాంతప్రజలకు శ్రేయస్సు నుయిచ్చే యీ కొరంగి ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేయటం నా కెంతో ఆనందదాయకం."

ప్రజారోగ్య శాఖామంత్రి కళా వెంకట్